## యాదగిరిగుట్ట మున్సిపాలిటీ
# అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

మార్నింగ్ వాక్ విత్ పబ్లిక్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల

ప్రజాపాలన కార్యక్రమంపై ఆఫీసర్లతో బీర్ల ఐలయ్య రివ్యూ



16లో...

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 28, డిసెంబర్ 2023 16 పేజీలు




# నేటి నుండి
# ప్రజాపాలన

- ఐదు పథకాలకు ఒకే ధరఖాస్తు
- జిల్లాలో 58 టీమ్‌ల నియామకం
- 3425 కౌంటర్లు
- రేషన్ కార్డు లేకపోయినా ధరఖాస్తులు చేసుకోవచ్చు
- కేంద్రాల్లో మౌళిక వసతుల కల్పన

ప్రభాతవార్త, సూర్యాపేట : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమం నేడు ప్రారంభం కానుంది. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిగావించారు. నేడు గ్రామాలను సందర్శించి గ్రామసభలు నిర్వహించనున్నారు. తహసీల్దార్, ఎంపిడివోలతో టీమ్‌లను ఏర్పాటు చేశారు. ధరఖాస్తు ఫారాలను సైతం సిద్ధం చేశారు. నోడల్ అధికారులు, మండల స్థాయి అధికారులతో ఇప్పటికే సమావేశాలు నిర్వహించి కార్యక్రమ నిర్వహణపై అవగాహన కల్పించారు. గ్రామాలు, మున్సిపాలిటీ పరిధిలో గ్రామసభలు ఏ విధంగా నిర్వహించాలి, ధరఖాస్తుల స్వీకరణ తదితర అంశాలపై టీమ్ సభ్యులకు శిక్షణ ఇచ్చారు. బుధవారం ప్రభుత్వం ధరఖాస్తు ఫారాలను కూడా విడుదల చేసింది. ఐదు పథకాలకు లబ్దిదారులను ఎంపిక చేయనున్నారు. ప్రజలు కూడా ఐదు పథకాలకే ధరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. అభయహస్తం పేరిట ధరఖాస్తు ఫారాన్ని రెండు భాగాలుగా తయారు చేసి విడుదల చేశారు. ధరఖాస్తు ఫారాల్లో ఏ ఏ వివరాలను పేర్కొనాలో సూచించారు. ఏ పథకం కింద లబ్ది పొందాలనుకుంటున్నారో సదరు పైకానికి సంబంధించిన సమాచారం రాయాల్సి ఉంటుంది. 2వ పేజీలో...

## 30న లోక్అదాలత్

జిల్లా ఇన్‌చార్జి జడ్జి డి.దుర్గాప్రసాద్



16లో...



# ఆ మూడు కుర్చీలు హస్తగతమేనా..?

### మున్సిపల్ చైర్మన్, ఎంపిపి, సొసైటీ చైర్మన్‌లపై అవిశ్వాస తీర్మానానికి సిద్ధం



కోదాడ రూరల్, ప్రభాతవార్త : ఇటీవల రాష్ట్రంలో అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో కోదాడ శాసనసభ స్థానంతో పాటు రాష్ట్రంలో మెజార్టీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో కోదాడలో ఎన్నికలకు ముందు మారిన రాజకీయ సమీకరణాలతో నాటి అధికార పక్ష నేతలు పలువురు నేటి అధికార పక్షంలో చేరడంతో కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని నమోదు చేసింది. దీంతో ప్రస్తుత పరిపాలనలో ఉన్న మున్సిపల్ పాలకవర్గం, మండల పరిషత్ పాలకవర్గం, కోదాడ పరపతి సంఘం పాలకవర్గాలు ప్రతిపక్ష పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ ఈ మూడు పాలకవర్గాలపై కన్నేసినట్లు తెలుస్తుంది. 2లో..

## నేటి నుండి ప్రజాపాలన

**మొదటి పేజీ తరువాయి**

ధరఖాస్తుతో పాటు ఆధార్, తెల్లరేషన్ కార్డు జీరాక్స్ ప్రతులను జతపరచాల్సి ఉంటుంది. ధరఖాస్తులో పేర్కొన్న వివరాలన్నీ నిజమని ధృవీకరిస్తూ సంతకం చేయాలి. మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకం, గృహజ్యోతి, చేయూత పథకాలకు గ్రామసభల్లో ధరఖాస్తులను స్వీకరిస్తారు. మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ. 2500 ఆర్థిక సహాయం పొందాలంటే సదరు కాలమ్‌లో టిక్ చేయాల్సి ఉంటుంది. రూ. 500 గ్యాస్ సిలిండర్ నిమిత్తం గ్యాస్ కనెక్షన్ నెంబర్, సరఫరా చేస్తున్న కంపెనీ, సంవత్సరానికి వినియోగించే సిలిండర్‌ల సంఖ్య పేర్కొనాలి. గృహజ్యోతి కింద నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందేందుకు విద్యుత్ మీటర్ కనెక్షన్ నెంబర్ ధరఖాస్తు ఫారంలో రాయాల్సి ఉంటుంది. ఈ పథకాలకు సంబంధించి ఎలా ధరఖాస్తు చేయాలో అధికారులు ప్రజలకు వివరిస్తున్నారు. ఇదిలా ఉండగా పక్కా ప్రణాళికతో జిల్లాలోని ప్రజా పాలన నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ సిహెచ్. ప్రియాంక తెలిపారు. జిల్లాలో 58 టీమలను, 3425 కౌంటర్లను గ్రామాలు, మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నార. కేంద్రాల్లో మౌళిక వసతులు కల్పించామన్నారు. రేషన్ కార్డు లేని వారు కూడా ధరఖాస్తులు అందజేయవచ్చన్నారు. గ్రామపంచాయితీలో, మున్సిపాలిటీలలో ప్రజా పాలన కార్యక్రమం ఉదయం 8 గంటల నుండి మద్యాహ్నం 12 గంటల వరకు తిరిగి మద్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి రోజు సూర్యాపేట జిల్లాలో 116 గ్రామసభలు నిర్వహించనున్నారు. ప్రతి 100 కుటుంబాలకు ఒక కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. ధరఖాస్తులను ఇప్పటికే గ్రామపంచాయితీలు, మున్సిపాలిటీలకు చేరవేసి ప్రజలకు అందేలా చర్యలు తీసుకున్నారు. గ్రామసభలు నిర్వహించిన రోజు లబ్దిదారులు సమయానికి ధరఖాస్తులు ఇవ్వకపోతే మరుసటి రోజు సంబంధిత గ్రామంచాయితీలో అందజేసి రశీదులు పొందవచ్చు. జిల్లాలో 475 గ్రామపంచాయితీలలో 247 మ ంది సభ్యులతో 46 టీమ్‌లను, 2581 కౌంటర్‌లను ఏర్పాటు చేశారు. ఐదు మున్సిపాలిటీల పరిధిలలోని 141 వార్డులలో 52 మంది సభ్యులతో 12 టీమ్‌లను, 844 కౌంటర్లను ఏర్పాటు చేశారు. మొత్తంగా 616 గ్రామపంచాయితీలు, మున్సిపాలిటీలలో 299 మంది సభ్యులతో 58 టీమ్‌లు 3425 కౌంటర్లను ఏర్పాటు చేశారు. కేంద్రాల వద్ద ప్రజలు ఇబ్బంది పడకుండా పోలీసుల పర్యవేక్షణ ఉంటుందని అదనపు ఎస్పీ నాగేశ్వరరావు తెలిపారు. ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. కౌంటర్ల వద్ద క్యూలో నిలబడి ధరఖాస్తులు అందజేసేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఏ రోజు ఏ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాలో షెడ్యూల్‌ను నిర్ణయించి అందుకు అనుగుణంగా గ్రామసభలు నిర్వహించనున్నారు. ప్రజాపాలన జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు రాష్ట్ర మంత్రులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంటరెడ్డిలతో పాటు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ప్రజాపాలనలో పాల్గొననున్నారు.

## చేగోని సత్యం గౌడ్‌కు దక్కిన అరుదైన గౌరవం



**మోత్కూర్ ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా కేంద్రంలోని నీలగిరి డిగ్రీ కళాశాలలో మంగళవారం రాత్రి తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీ అధ్యక్షుడు ప్రకాష్ సమక్షంలో జరిగిన మహాత్మాగాంధీ యూనివర్సిటీ అఫిలియేటెడ్ కళాశాలల యాజమాన్యం ఎన్నికల్లో చౌగోని సత్యం గౌడ్‌ను ఉపాధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జాక్(కేజీ టూ పీజీ) అధ్యక్షుడు జింజిరీఆల రమణారెడ్డి, ఎంజి యూనివర్సిటీ ఈసీ మెంబర్ బి.సూర్యానారయణరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం గౌడ్ మాట్లాడుతూ... నాపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు యూనివర్సిటీ కింద నడుపబడుతున్న కళాశాలల యాజమాన్యంకు కృతజ్ఞతలు తెలుపుతూ, సమస్యలను ఎప్పడికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన ఐఆర్‌సీఎస్



**మోత్కూర్ ప్రభాతవార్త:**

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మోత్కూర్‌కు వచ్చిన సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీ నరసింహ రెడ్డి, మోత్కూర్ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఓ.సత్యనాడ్, ఎం.మంగేష్, జిల్లా డైరెక్టర్ ఎస్.ఎన్.చారి, అహ్మద్, మాజీ సర్పంచ్ చేతరాసి అంజయ్య, ప్రసాద్ తదితరులు కలిసి ఘనంగా సన్మానించారు.

# నేటి నుండి నల్లగొండ పట్టణంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

**మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు**

**నల్లగొండ అర్బన్, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమము ఈనెల 28 నుండి జనవరి 06 వరకు 8 పనుల దినములు నల్లగొండ పట్టణంలోని 48 వార్డులలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నల్లగొండ మున్సిపల్ కమీషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలోని 48 వార్డులలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వార్డు కౌన్సిలర్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతివార్డుకు టీం లీడర్లను, ఆర్పీలు,ఆశవర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఈ ప్రక్రియలో పాల్గొంటారు. ప్రతి వార్డులో ఐదు కౌంటర్ల ద్వారా దరఖాస్తులను తీసుకోనున్నట్లు తెలిపారు. ఐదు గ్యారంటీలకు ఒకే దరఖాస్తులు ఒక కుటుంబం ఒకటి దరఖాస్తు చేస్తే సరిపోతుందని తెలిపారు. దీనికి ఆధార్‌కార్డు,రేషన్ కార్డు ఉంటే ప్రతిఒక్కరు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మహాలక్ష్మి పథకం, రైతు భరోసా, పథకం, గృహజ్యోతి పథకం, ఇందిరమ్మ ఇండ్లు, పథకం, చేయూత పథకం, లబ్ధి పొందుటకు ఒకే దరఖాస్తు ఫారములో నింపుకొని మీ ఆధార్‌కార్డు జీరాక్స్,రేషన్ కార్డు జీరాక్స్ ప్రతులను జతపర్చి, కుటుంబ యజమాని పాస్‌ఫోటో సమర్పించి రశీదు పొందవలెను. ప్రతి రోజు 6వార్డులలో సభలు వార్డు కార్యాలయముల యందు వార్డు కౌన్సిలర్ అధ్యక్షతన నిర్వహిస్తామన్నారు. ఈనెల 28 తేదిన 1,2,3,4,5,6 వార్డులలో గ్రామ సభలు, 29 తేదిన 7,8,9,10,11,10 వార్డులలో గ్రామ సభలు, 30వ తేదిన 13,14,15,16,17,18 వార్డులలో 02తేదిన 19,20,21,22,23,24, వార్డులలో 03వ తేదిన 25,26,27,28,29,30 వార్డులలో, 04 తేదిన 31,32,33,34,35,36 వార్డులలో, 05వ తేదిన 37,38,39,40,41,42 వార్డులలో, 06 తేదిన 43,44,45,46,47,48 వార్డులలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణంలో కౌన్సిలర్‌లు అందరూ ప్రజాపాలనలో భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. ప్రజా పాలన ప్రతి నాలుగు నెలలకు ఒకసారి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఆ మూడు కుర్చీలు హస్తగతమేనా..?

**మొదటి పేజీ తరువాయి**

మున్సిపాలిటీలో ప్రస్తుతం టిఆర్ఎస్‌కు చెందిన వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ చైర్మన్‌గా పాలకవర్గం కొనసాగుతుంది. చైర్మన్ తన పదవీ కాలంలో ఒక సంవత్సరం పాటు శాసనసభ్యులతో సక్రమంగా ఉన్నప్పటికీ తదనంతరం పరణామాలతో చైర్మన్ స్వంత పార్టీకి చెందిన ఎమ్మెల్యేకు దూరం కావడం జరిగింది. మూడు సంవత్సరాలుగా ఇదే పద్ధతి కొనసాగుతూ ఎమ్మెల్యే తనను పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు చైర్మన్ పలుమార్లు తెలియజేసిన సంగతి విదితమే.

అసెంబ్లీ ఎన్నికల సమయంలో పార్టీ పెద్దలు ఇద్దరికీ సర్దిచెప్పడంతో అప్పటి వరకు పార్టీలోని అసమ్మతి నాయకులతో కలిసి ఉన్న చైర్మన్ భర్త లక్ష్మీనారాయణ ఎమ్మెల్యేతో కలిసి అతని విజయానికి కృషి చేయడం జరిగింది. ఈ క్రమంలో ప్రస్తుతం 35 మంది కౌన్సిలర్లు ఉండగా 25 మంది కాంగ్రెస్ పార్టీకి చెందినవారై ఉన్నందున చైర్మన్‌పై అవిశ్వాసాన్ని ప్రకటిస్తూ కలెక్టర్‌కు ధరఖాస్తు అందజేసినట్లు సమాచారం. అదే విధంగా కోదాడ ఎంపిపి టిఆర్ఎస్‌కు చెందిన వారై ఉండగా తను షాడో ఎమ్మెల్యేగా ఉందని ఆరోపణలను ఎదుర్కొంటూ ప్రారంభం నుండే కొద్ది మంది ఎంపిటిసిలకు కంటగింపుగా తయారైంది. ఈ ఎన్నికల సమయంలో టిఆర్ఎస్‌కు చెందిన వైస్ ఎంపిపి, ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మొత్తం 11 మంది ఎంపిటిసిలు కాగా వారిలో ఇద్దరు మృతి చెందడంతో 9 మంది మిగిలారు. వీరిలో 8 మంది ఎంపిటిసిలు ఎంపిపిపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు సన్నద్ధమయ్యారు.

కోదాడ వ్యవసాయ సహకార పరపతి సంఘంలో 13 మంది సభ్యులకు గాను ఐదుగురు టిఆర్ఎస్, 8 మంది కాంగ్రెస్ సభ్యులు ఉన్నందున వారు సైతం చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టేందుకు త్వరలో కలెక్టర్‌ను కలవనున్నారని సమాచారం. కోదాడ మున్సిపాలిటీ, మండలంలో పట్టు సాధించే దిశగా కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతుంది. పదవుల పందేరంతో పాటు ప్రజా సమస్యలను ఎంత వరకు పరిష్కరించి ప్రజల మెప్పు పొందుతారో వేచి చూడాలి మరి.

## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ఉచిత నమోదు కార్యక్రమం

**మోత్కూర్ ప్రభాతవార్త:** బుధవారం పీఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పీవీ శ్యాంసుందర్ రావు సహకారంతో భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం, ఉచిత నమోదు కార్యక్రమం మోత్కూర్ పట్టణ కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద గల ఎల్ఐసీ సోమ నరసయ్య ఆఫీస్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్, మున్సిపల్ శాఖ అధ్యక్షులు పోచం సోమయ్య మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజల సంక్షేమం కోసం ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఈ పథకం ద్వారా 18 రకాల చేతివృత్తుల వారు అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని




కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు దిఈ సందీప్, ఉపాధ్యక్షులు ఆరే శ్రీను, గుదే మధుసూదన్, నరకుడు బిందెల శీను, టంగుటూరి వెంకన్న, బరిగల శేఖర్, కొంపల్లి గణేష్, చామల శ్యామల, నరేష్, ముక్కామల మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మోత్కూర్ ప్రభాతవార్త:** మోత్కూర్ మున్సిపాలిటీ నాలుగో వార్డులో బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్యాంశెట్టి రమేష్ బాబు తల్లి అంకమ్మ మరణించారు. వారి మృతదేహానికి స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్, డీసీసీ ప్రెసిడెంట్ అండం సంజీవరెడ్డి పూలమావేసి, కుటుంబ సభ్యులను, కాంగ్రెస్ పార్టీ కొండగడప సీనియర్ నాయకులు లింకల యాదయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి, వాళ్ళ కుటుంబాన్ని కూడా ఓదార్చరు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ఎర్రబెల్లి మల్లమ్మ యాదయ్య, మోత్కూర్ టౌన్ ప్రెసిడెంట్ గుండెగోని రామచంద్ర గౌడ్, పైల సోమిరెడ్డి, ఎర్రబెల్లి కృష్ణ, అంబటి విజయకుమార్, కస్తూరి వీరస్వామి, వడ్లకొండ మల్లయ్య, లెంకల అవిలి మల్లు, అంబటి సోమయ్య, మురారిశెట్టి శేఖర్, కృష్ణ, నోముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



**అడ్డగూడూరు ప్రభాతవార్త:** మండలంలోని చిర్రగూడూరు గ్రామానికి చెందిన పర్రెపాటి సోమన్న ఇటీవల మృతి చెందారు. బుధవారం జై భీమ్ డిజె సాంగ్స్ బృందం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో దర్శనాల యాదగిరి, దర్శనాల సతీష్, కమ్మంపాటి గోపి, పర్రెపాటి సోమన్న, పర్రెపాటి యాకన్న, పర్రెపాటి లింగయ్య, పర్రెపాటి నర్సింహ, దర్శనాల మధు, చిప్పలపల్లి చింటూ, పర్రెపాటి ప్రశాంత్, మందుల గణేష్ పాల్గొన్నారు.

# అగ్రిమెంట్ చేయాలని లేబర్ ఆఫీస్ ముందు కార్మికుల ధర్నా

నల్లగొండ అర్బన్, డిసెంబర్ 27,ప్రభాతవార్త:
విశాఖ ఇండస్ట్రీయల్ లిమిటెడ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్‌టియుసి) గజలాపురం కార్మికుల అగ్రిమెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం పట్టణంలోని లేబర్ కార్యాలయం ముందు విశాఖ ఇండ స్ట్రీయల్ కార్మికుల ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జమాలుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మొయినొద్దీన్‌లు మాట్లాడుతూ విశాఖ ఇండస్ట్రీయల్ లిమిటెడ్ కార్మికులతో చేసుకున్న అగ్రిమెంట్ 30 జూన్ 2023 నాటికి ముగిస్తున్నప్పటికి యాజ మాన్యం స్పందించకుండా కార్మికులకు ఇబ్బందులకు గురి చేస్తుందని వెంటనే జిల్లా లేబర్ అధికారులు చొరవ తీసుకొని అగ్రిమెంట్ చేయించే విధంగా చొరవ చూపాలని డిమాండ్ చేశారు. నూతన అగ్రిమెంట్ కోసం నోటీసులు కూడా ఇవ్వామని తెలిపారు. విశాఖ ఇండస్ట్రీయల్‌లో సభ్యులు లేనటువంటి యూనియన్ నాయకులు అగ్రిమెంట్ చేయకుండా అడ్డుకుంటున్నారని అలాంటి వారి మాటలను లేబర్ అధికారులు వినవద్దని వెంటనే విశాఖ ఇండస్ట్రీయల్ యాజమాన్యంతో మాట్లాడి అగ్రిమెంట్ చేసి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం లేబర్ అధికారికి



వినతి పత్రాన్ని సమర్పించారు. ధర్నాకార్యక్రమంలో విశాఖ ఇండస్ట్రీయల్ లిమిటెడ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నూకపంగ రమేష్, దూదిమెట్ల సందీప్, ఐఎన్‌టియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గులాబ్ జాలని,షేక్ ఖలీల్, వి.విజయ్, టి.బుచ్చిబాబు, రాములు, పరుశరావులు, సతీష్, సాయి, విజయ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్, డిసెంబర్, 27 ప్రభాతవార్త



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని 18వ వార్డు కౌన్సిలర్ కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా అన్నారు. బుధవారం కాంగ్రెస్ సంక్షేమ పథకాలపై స్థానిక బుడిగ జంగాల కాలనీల్లో ఆరు గ్యారంటీ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించారు. అర్హులైన ప్రజలు ఈ నెల 28 నుంచి నిర్వహించే సభల్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పాటి శంకర్, బొబ్బిళ్ల మురళి, చింతల సాయిలు, ఒర్సు రాజు, టి.నర్సింహ, దశరథ, పస్తం యాదయ్య, రాంబాబు, మల్లేశం, మాదని ఎల్లప్ప, శ్రీను, మల్లేశం, పస్తం మల్లేశం తదితరులున్నారు.

# సాగర్‌లో రాష్ట్ర స్థాయి నెట్ బాల్ క్రీడా పోటీలు

నాగార్జునసాగర్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:
అంతర్జాతీయ చారిత్రక ప్రాముఖ్యత కలిగిన నాగార్జునసాగర్‌లో రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ క్రీడా పోటీలను ఉమ్మడి నల్లగొండ జిల్లా నెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఉమ్మడి నల్లగొండ జిల్లా నెట్‌బాల్ క్రీడా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శికిరణ్ కుమార్ తెలిపారు. బుధవారం నాడు నాగార్జునసాగర్‌లోని సెయింట్ జోసెఫ్ పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరవ రాష్ట్ర స్థాయి జూనియర్ నెట్‌బాల్ పోటీలను ఈనెల 30వ తేది నుండి మూడు రోజుల పాటు నాగార్జునసాగర్ హిల్ కాలనీలో సెయింట్ జోసెఫ్ పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 22 జిల్లాల నుండి సుమారు 600 మంది క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొంటారన్నారు. సెయింట్ జోసెఫ్ పాఠశాల



1992 93 విద్యా సంవత్సరం 10వ తరగతి పూర్వవిద్యార్థులు ఈ క్రీడా పోటీల నిర్వహణలో సహకారం అందిస్తు న్నారని తెలిపారు. ఈ క్రీడా పోటీలకు గాను క్రీడాభిమానులు, క్రీడా కారులను ప్రోత్స హించేవారు. తమ సలహాలు సూచనలతో పాటు ఆర్థిక సహకారాలని అందించాలని కోరారు. ఈ క్రీడా పోటీలకు ఆర్థికి సహకారం అందించేవారు. 9160494743 ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సిస్టర్ అన్నమ్మ, సిస్టర్ త్రీజ, సిస్టర్ క్లారా, రిటైర్డ్ పి.ఈ.టి అనురాధ, ఉపాధ్యాయులు శివకుమార్, పాఠశాల పూర్వ విద్యార్థులు రాజగోపాల్‌రెడ్డి, కరుణాకర్, నినన్, విజయ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాభివృద్ధికి దివీస్ తోడ్పాటు అభినందనీయం

చౌటుప్పల్, డిసెంబర్, 27 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ప్రభుత్వ విద్యా సంస్థలను మరింత బలోపేతం చేయడం కోసం దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినంద నీయమని పంతంగి సర్పంచు బాతరాజు సత్యం అన్నారు. గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు దివీస్ యాజ మాన్యం సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు సమకూర్చిన స్కూల్ బ్యాగులు, స్టైండిల్స్‌ను అందజేశారు. దివీస్ తోడ్పాటును సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రఘుప్రసాద్, బి.బాలరాజు, ఉపాధ్యాయులు, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.

# ప్రతి జిల్లాలో నీరా ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలి

గీతాపని వారాల సంఘం రాష్ట్ర నాయకులు పబ్బు వీరస్వామి

నల్లగొండ అర్బన్, డిసెంబర్ 27,ప్రభాతవార్త:
ప్రతి జిల్లాలో గీతా వృత్తిని నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న గీతా పనివారల కోసం నీరా ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వము ఏర్పాటు చేయాలని జిల్లా గీత పనివార్ల సంఘం రాష్ట్ర నాయకులు పబ్బు వీరస్వామి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో సంఘం కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెయ్యికోట్లతో సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వృత్తిని నమ్ముకొని జీవనోపాధి చేస్తున్న గీత కార్మికుడు ప్రమాదవశాత్తు చెట్లపై నుండి పడితే పాత పద్ధతిలో మెడికల్ సర్టిఫికేట్ ద్వారానే పర్మినెంట్ ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. గీత పనివారాల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సైదులు మాట్లాడుతూ అర్హులైన గీత కార్మికులకు వృత్తి పెన్షన్ మంజూరు



చేయాలని డిమాండ్ చేశారు. దరఖాస్తులు చేసుకున్న సొసైటీ, టిఎస్‌టిలకు లైసెన్సు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో బెల్టు షాపులను రద్దు చేయాలన్నారు. ప్రతిగీతకార్మికునికి ద్విచక్ర వాహనాన్ని మంజూరు చేయాలన్నారు. తాటి, ఈత వనాల పై గీతాకార్మిక సొసైటీలకు చెట్టు పట్టాలనివ్వాలన్నారు.ఈ సమావేశంలో సంఘం నాయకులు చింతపల్లి పుల్లయ్య, కుంభం జయరాములు,వనం వెంకన్న, ఎరుకల నిరంజన్, దోతి పాండరి, బి.వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ జయ రామ జయ జయ రామ నామ జపం

రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో బుధవారం శ్రీరామ జయ రామ జయ జయ రామ నామ జపాన్ని కొన సాగించారు. ఆర్ఎస్ఎస్, విహెచ్‌పి, బజరంగ్ దళ్, సభ్యులు, భక్తులు, పిల్లలు కార్య క్రమంలో పాల్గొన్నారు. అయోధ్య రామ జన్మభూమి పర్వ పవిత్ర అక్షింతల రాక సందర్భంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు.




## బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, పడమటిపల్లి గ్రామం, దేవరకొండ మండలం, నల్లగొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం వద్ద ఉన్న సర్వే నెంబర్ 223/అ లో విస్తీర్ణం 1883.68చ.గలు, 1575 చ.మీల విస్తీర్ణంలో భారత పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్ (బి.పి.సి.ఎల్.) వారు రిటైల్ అవుట్ లెట్ బంకు స్థాపించనున్నారు. సరిహద్దులు: తూర్పు: పల్లా రవీందర్‌రెడ్డి యొక్క భూమి, పడమర: కాటం లక్ష్మమ్మ యొక్క భూమి, ఉత్తరం: ఎన్.హెచ్.167 రోడ్డు, దక్షిణం: కాటం లక్ష్మమ్మ యొక్క భూమి. ఎవరేని వ్యక్తి లేదా సంస్థ(అర్గనైజ్డ్ లేదా అనార్గనైజ్డ్) సదరు ఆస్తిపై ఏ విధమైన ,ఏవేని అభ్యంతరాలు కలిగి ఉన్న వాటిని ప్రచురణ తేదీ నుండి 7 రోజులలోపు వారి అభ్యంతరాలకు మద్దతుగా సంబందిత మరియు అవసరమైన డాక్యుమెంట్లతో పాటు దిగువన పేర్కొన్న చిరునామాకు తెలుపగలరు.

తేదీ: 28-12-2023 వి.వి. రామారావు
ఎండి.షౌకత్ అలీ
నివాసం: ఇంటి నెంబర్ : 18/62/1
గాంధీనగర్, దేవరకొండ
సెల్ నెంబర్: 9848787145


# అసైన్డ్ భూములను గుర్తించి దళితులకు పంపిణీ చేయాలి

... ఆర్ఐ పాండురంగారెడ్డికి వినతి

మర్రిగూడ,27డిసెంబర్,ప్రభాతవార్త:
మర్రిగూడ మండలంలోని 18 రెవెన్యూ గ్రామాలవారిగా బంజరాయి అసైన్డ్ భూములను గుర్తించి దళితులకు పంపిణీ చేయాలని బుధవారం మర్రిగూడ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ పాండురంగారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని ఎన్నికల్లో వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి దళితులకు మొండి చేయి చూపి ప్రభుత్వ భూములను తమ ఆధీనంలో పెట్టుకుందని ఆరోపించారు. నేడ సోనియమ్మ రాజ్యం వచ్చిందని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తమ ప్రభుత్వంలో దళితులకు మూడెకరాల భూమిని గ్రామాలలో ఉన్న బంజరాయి భూములను సర్వే చేయించి పేదలకు ఇచ్చి నప్పుడే సోనియమ్మ రాజ్యంలో దళితులకు న్యాయం జరుగు తుందన్నారు. ఇట్టి భూములు భూస్వాముల ఆధీనంలో ఉన్నాయని, రెవెన్యూ అధికారులు గ్రామాలలోకి వెళ్లి ప్రభుత్వ బంజరాయి భూములను గుర్తించి వాటిని వెలికి తీసి భూమిలేని పేదలకు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల సహాయ కార్యదర్శి నీలకంఠం రాములు, చెల్లం ముత్యాలు, అప్పంగి ముసలయ్య, బుల్లి యాదయ్య , పగిళ్ల మల్లయ్య, నారోజు అంజాచారి, నందిపాటి సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి ప్రజావాణి కార్యక్రమం

*కోదాడ రూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త*

రాష్ట్రంలో నూతనంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు సంబంధించి ఐదు గ్యారెంటీలకు సరైన అర్హులను నిర్ణయించేందుకు నేటి నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుండి ధరఖాస్తులు స్వీకరించేందుకు ప్రజావాణి కార్య;క్రమాన్ని ఏర్పాటు చేసింది. దీంట్లో భాగంగా కోదాడ మండలంలోని 16 గ్రామపంచాయితీల్లో నేటి నుండి జనవరి 6 వరకు ప్రజల నుండి పథకాల నిమిత్తమై ధరఖాస్తులను స్వీకరించ నున్నట్లు రెవిన్యూ అధికారులు తెలిపారు. ప్రజలకు ధరఖాస్తులను ప్రభుత్వమే అంద జేస్తుందన్నారు. ధర ఖాస్తులు ఎవరు ఏ పథకానికి ధరఖాస్తు చేస్తున్నారో అందులో తెలియ జేయాలని, అన్ని పథకాలకు సంబంధించి ఒకే ధరఖాస్తు ఉంటుందన్నారు. ధరఖాస్తులు వేర్వేరు పథకాలకు సంబంధించి విభాగాలుగా విభజించ



బడి ఉంటుందన్నారు. ఎవరికి ఏ పథకం అవసరమో ఆ విభాగాన్ని పూర్తి చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. ధఖాస్తులకు సంబంధించి ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జనవరి 6వ తేదీ తరువాత కూడా అర్హుల నుండి ధరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు. మండలంలోని 8 గ్రామాల్లో తహసీల్దార్ టీమ్ లీడర్గా, మరో 8 గ్రామాల్లో ఎంపిడివో టీమ్ లీడర్గా వ్యవహరిస్తూ ప్రతి రోజు రెండు గ్రామాల్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. నేడు మండల పరిధిలోని అడ్లూరు, రామలక్ష్మీపురం, అల్వాలపురం, దోరకుంట గ్రామాల్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించ బడుతుందన్నారు. అదే విధంగా మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డులు ఉండగా మున్సిపల్ కమీషనర్, మేనేజర్, డీఈల ఆధ్వర్యంలో మూడు టీమ్లు ప్రజావాణి కార్యక్రమన్ని నిర్వహించనున్నట్ల మున్సిపల్ కమీషనర్ తెలిపారు. ప్రతి రోజు ఆరు వార్డులలో ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ధరఖాస్తుదారుని నుండి ధరఖాసు_ను స్వీకరించి రశీదును ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు.

# షెడ్యూల్ ప్రకారం ప్రజాపాలనను నిర్వహించాలి

*నడిగూడెం, డిసెంబర్ 27 ప్రభాతవార్త*

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వివిధ శాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారులు సతీష్కుమార్, వీరారెడ్డిలు మాట్లాడుతూ నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం మ ండలంలో ప్రజాపాలనను నిర్వహించా లన్నారు. ఆయా గ్రామాలకు టీమ్ లీడర్లను, సభ్యులను నియమించినట్లు పేర్కొన్నారు. కేటాయించిన గ్రామాల్లో అధికారులు నిర్ణయించిన సమయానికి ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించాలన్నారు. ఈ నెల 28న వల్లాపురం, తెల్లబెల్లి, రామాపురం, ఎఖ్లాస్ఖాన్పేట, 29న చాకిరాల, రత్నవరం, సిరిపురం, శ్రీరంగాపురం, 30న కాగితరామచంద్రాపురం, నారాయణపురం, కరివిరాల, చెన్నకేశవాపురం, జనవరి 2న నడిగూడెం, వేణుగోపాలపురం, బృందావనపురం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపిడివో సయ్యద్ ఇమామ్, తహసీల్దార్ హేమామాలిని ఆధ్వర్యంలో రెండు టీమ్ల సభ్యులు గ్రామాలను సందర్శించి గ్రామసభలు నిర్వ హిస్తారన్నారు.




ధరఖాస్తుల స్వీకరణకు కౌంటర్లను ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వచ్చిన ధరఖాస్తులన్నీ డిజిటలైజేషన్ చేయాలని సూచించారు. అధికారుల సందేహాలను నివృతి చేశారు. గ్రామ సభల నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో జాతిపిత గాంధీజి విగ్రహావిష్కరణ

*కోదాడ రూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త*



మున్సిపల్ పరిధిలోని కొమరబండ ప్రాథమిక పాఠశాల నందు వాసవి వనితా క్లబ్ కొమరబండ వారి ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. 104ఎ గవర్నర్ వెంకటగురుమూర్తి చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్, ఆర్సి వంగవీటి లోకేష్, పోలిశెట్టి నవీన్కుమార్, సతీష్కుమార్, బుస్సా అనిల్కుమార్, బ ండారి శ్రీనివాసరావు, కొమరబండ వాసవి క్లబ్ అధ యక్షుడు పైడిమర్రి రామారావు, కార్యదర్శి నల్ల నాగేశ్వరరావు, కోశాధికారి ఓరుగంటి శ్రీనివాసరావు, వనితా క్లబ్ అధ్యక్షుకాలు బుస్సా శ్వేత, కార్యదరిశ పైడిమర్రి శారద, కోశాధికారి పైడిమ ర్రి శ్రీదేవి, మాజీ ఎంపిపి వంగవీటి రామారావు, పైడిమర్రి సుధాకర్, గజ్జి రామ్మూర్తి, బొడ్ల నాగేశ్వరరవు, 10, 11 వార్డుల కౌన్సిలర్లు మామిడి రామారావు, నెమ్మాది బాబు, మాజీ సర్పంచ్ సంపెట రవి, వంగవీటి అంబరీష్, కల్వకుంట్ల రాజేష్, వంగవీటి వెంకన్న, బొడ్ల మదన్మోహన, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాను సవరించాలని వినతి

*నడిగూడెం, డిసెంబర్ 27 ప్రభాతవార్త*

మండల పరిధిలోని కాగితరామచంద్రాపురం గ్రామ ఓటర్ల జాబితాలో తప్పులు చోటుచేసుకున్నందున సవరించాలని తెలుగుదేశం పార్టీ నాకులు బుధవారం సయ్యద్ ఇమామ్కు వినతిపత్రం అందజేశారు. ఓటర్ల జాబితా అస్తవ్యస్తంగా ఉందన్నారు. ఒక వార్డులో నివసిస్తున్న ప్రజల ఓట్లు, మరో వార్డు జాబితాలో నమోదైనట్లు పేర్కొన్నారు. జరగబోయే స్థానిక సంస్థలు, పార్లమెంట్ ఎన్నికల నాటికి ఓటర్ల జాబితాను సరిచేసి న్యాయం చేయాలని కోరారు.ఈ కార్య క్రమంలో మండల టిడిపి ఉపాధ్యక్షుడు షేక్ జహీర్, గ్రామశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చక్రాల పిచ్చయ్య, షేక్ రఫీ పాల్గొన్నారు.



## ప్రజా పాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**అనంతగిరి, డిసెంబర్ 27 ప్రభాతవార్త** :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి చుండూరు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ప్రజలకు చేరవయ్యేందుకే ప్రభుత్వం ప్రజాపాలన కార య క్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించినటువంటి ప్రజా పాలన కార్యక్రమంలో



మండలంలో అర్హులలైన వారందరికీ పథకాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ప్రజల విజ్ఞప్తులను స్వీకరించేందకు గ్రామాల్లో పంచాయితీ కార్యాలయాల్లో కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ప్రజాపాలన యొక్క ధరఖాస్తు ఫారములు కౌంటర్ వద్ద ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు, తిరిగి మద్యాహ్నం 2 గంటల నుండి 6 గంటల వరకు ధరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని తెలియజేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చసుకోవాలని అధికారులను ఆదేశించారు.




## సింగిల్విండో చైర్మన్పై అవిశ్వాసానికి వినతి

*నడిగూడెం, డిసెంబర్ 27 ప్రభాతవార్త*



నడిగూడెం సింగిల్విండో చైర్మన్ పుట్టా రమేష్పై అవిశ్వాస తీర్మాన ప్రతిపాదనల్లో భాగంగా బుధవారం పలువురు డైరెక్టర్లు జిల్లా సహకార అధికారికి వినతిపత్రం అందజేశారు. సహకార సంఘంలో నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు, స ంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొబైల్ డీజిల్ ట్యాంకర్ విషయంలో అవకతవకలు చోటుచేసుకున్నట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. వల్లాపురం గ్రామంలో గోడౌన్ నిర్మాణంలో నిధుల దుర్వినియోగం జరిగినట్లు టెండర్లను పిలవకుండానే పనులు చేపట్టారని డైరెక్టర్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. సంఘ బైలా నిబంధనలకు విరుద్ధంగా ఇరువురు సిబ్బందిని విధుల నుండి తొలగించారన్నారు. సదరు అంశాలపై విచారణ జరిపి అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని డైరెక్టర్లు కోరారు. డీసీవోకు వినతిపత్రం అందజేసిన వారిలో డైరెక్టర్లు పద్మ, రమాదేవి, జయమ్మ, రాములు, సురేందర్రెడ్డి, వెంకటరెడ్డి, బంధయ్య తదితరులు ఉన్నారు.

## పల్లె వెలుగు బస్సులను పునరుద్ధరించాలని వినతి

*నడిగూడెం, డిసెంబర్ 27 ప్రభాతవార్త*

మండలంలోని వివిధ గ్రామాలకు పల్లె వెలుగు బస్ సర్వీస్లను పునరుద్ధరించాలని మండల టిడిపి నాయకులు బుధవారం కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. గతంలో పల్లె వెలుగు బస్సులను నడిపి నిలిపివేయడంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నందున బస్సులను పునరుద్ధరించాలని కోరారు. అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయించాలని, ఆరు గ్యారెంటీలు అర్హులందరికీ అందేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా పద్మావతిరెడ్డిని టిడిపి నాయకులు సన్మా నించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దొంతగాని శ్రీనివాస్, పల్లపు నాగేశ్వరరావు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి గుండు నాగేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు జహీర్, థామస్, కార్యదర్శి వీరన్న, నాయకులు సీతయ్య, పిచ్చయ్య, రఫీ, ఆంజనేయులు, వీరబాబు, వెంకటి, దుర్గయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ను తనిఖీ చేసిన జెడి సరోజినిదేవి

*మునగాల, డిసెంబర్ 27 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ను బుధవారం తెలంగాణ మోడల్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ సరోజినిదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు వివరాలు, రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై పలు సలహాలు, సూచనలు అందజేశారు. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా కష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చున్నారు. ఉపాధ్యాయలు నిరంతరం విద్యార్థులను మానిటరింగ్ చేస్తూ వారి విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాయిూశ్వరి, నాగేశ్వరరావు, అంబేద్కర్, జంపాల ప్రసన్నకుమారి మురళి పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను అర్హులకు అందించాలి

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్, 27 (ప్రభాతవార్త



పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందేలా అధికారులు పాటుపడాలని మండల స్పెషల్ ఆఫీసర్ మాన్య నాయక్ కోరారు. ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఈ నెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు చేపట్టిన గ్రామ సభలను జయప్రదం చేయాలని కోరుతూ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జయపాల్‌రెడ్డి, ఎంపిడిఓ రాములు, ఎస్ఐ, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, విబికెలు తదితరులున్నారు.

## బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం : ఎంపిటిసి శివరాత్రి కవిత సాగర్

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్, 27 (ప్రభాతవార్త



నారాయణపురం మండలం వావిళ్లపల్లి గ్రామంలో ఇటీవల విద్యుదాఘాతానికి గురై ఇల్లు దగ్ధమైన నిరుపేదను ఆదుకోవడానికి గుడిమల్కాపురం ఎంపిటిసి శివరాత్రి కవిత సాగర్ మానవత్వాన్ని చాటుకున్నారు. తనవంతు సహాయంగా రేకులతో ఇంటి నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను బుధవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు జక్కర్థ పాపయ్య, ఉప సర్పంచు రాజు, ఎంపిటిసి దోటి జంగయ్య, జినుకల యాదయ్య, గడ్డం మురళీధర్ రెడ్డి, తంగెళ్ల సత్తయ్య, రాజు, రాజశేఖర్, స్వామి తదితరులున్నారు. అదే విధంగా టిడిపి నియోజవకర్గ ఇంచార్జీ జక్కలి అయిలయ్య యాదవ్ తనవంతు సహాయంగా సమకూర్చిన బియ్యం, నిత్యవసర సరకులను టిడిపి నాయకులు దుబ్బాక స్వామి, వివిళ్ల సత్తయ్యలు అందజేశారు.

## ప్రజా పాలన కార్యక్రమంపై అవగాహన

చిట్యాల, డిసెంబర్ 27,(ప్రభాతవార్త:




ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ప్రజాపాలన కార్యక్రమం సన్నాహక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ అవగాహన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయహస్తం గ్యారంటీ పథకాలు, మహాలక్ష్మి,రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలు అమలు చేయుటకు ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రాగ్యా నాయక్, కమీషనర్ రందుర్గారెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# నేటినుంచి ప్రజా పాలన

చండూరు,27డిసెంబర్,(ప్రభాతవార్త:

మండలంలోని అన్ని గ్రామాలలో, మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో 28వ తేది గురువారం నుంచి జనవరి 6 వరకు ప్రజా పాలన నిర్వహించి 6 గ్యారెంటీల ధరఖాస్తులు స్వీకరించనున్నారు. గురువారం చండూరు మండలంలోని తాస్కానిగూడెం,జోగుగూడెం,పడమటితాళ్ల మూడు గ్రామ పంచాయతీలో అధికారులు ధరకాస్తులను స్వీకరిస్తారు.ఇందిరమ్మ అభయ హస్తం కింద మహాలక్ష్మి పథకంలో ప్రతి పేద మహిళకు నెలకు 25వందల రూపాయలు,, 500లకే గ్యాస్ సిలిండర్, రైతుభరోసా సంవత్సరానికి 15వేలు, కౌలు రైతులకు 15వేలు, రైతు కూలీలకు 12వేలు, చేయూత ఫించన్లు 4 వేల రూపాయలనుండి 6వేల వరకు, గృహజ్యోతి పథకంలో ప్రతి కటుంబానికి 2వందల యూనిట్ల ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు, ఇల్లులేని ప్రతి పేద కుటుంబానికి 5లక్షలు, తెలంగాణ ఉద్యమకారులకు 250చదరపు గజాల ఇంటి స్థలం పథకాల ధరఖాస్తులను అధికారులు ప్రతి వార్డు, ప్రతి గ్రామంలోని పేద మధ్య తరగతి ప్రజల వద్దకు వెళ్లి ధరఖాస్తు ఫారంలు నింపి తిరిగి తీసుకోనున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల అమలులో భాగంగా ఈ ధరఖాస్తుల స్వీకరణ చేపడుతున్నారు.

## అక్రమ మద్యం పట్టివేత,కేసు నమోదు

చండూరు రూరల్,27డిసెంబర్,(ప్రభాతవార్త:

చండూరు మండలం చామలపల్లి గ్రామంలో అక్రమంగా బెల్టు షాపు నిర్వహిస్తూ మద్యం విక్రయిస్తుండగా పోలీసులు బుధవారం తనిఖీలు చేపట్టి మద్యం బాటిళ్లను స్వాదీనం చేసుకుని ,వారిపై కేసు నమోదు చేశారు. మండలంలోని చామలపల్లి గ్రామంలో నిబంధనలకు విరుద్దంగా అలిశెట్టి భిక్షమయ్య బెల్టు షాప్ నడుపుతూ మద్యం విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు స్థానిక ఎస్ఐ ఉప్పు సురేష్ తన సిబ్బందితో తనిఖీలు చేపట్టి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని,అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా బెల్టు షాపు నిర్వహిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఎవరైనా అక్రమంగా బెల్టుషాపులు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

## చికిత్స పొందుతూ ఒకరు మృతి

కోదాడ రూరల్, డిసెంబర్ 27 (ప్రభాతవార్త

ఈ నెల 26న మండల పరిధిలోని దోరకుంట శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు రూరల్ ఎస్ఐ బి. సాయిప్రశాంత్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం అనంతగిరి మండలం తమ్మరబండపాలెంకు చెందిన వాంకుడోతు భిక్షం(46) ఆయన తమ్ముడు వాంకుడోతు శివ ఇద్దరు కలిసి ద్విచక్రవాహనంపై రాడ్ బెండింగ్ పని నిమిత్తం చిమిర్యాల గ్రామానికి వెళ్తుండగా దొరకుంట గ్రామ శివారులో జాస్పర్ షోరూమ్ వద్దకు రాగానే వెనుక నుండి వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వాంకుడోతు భిక్షం ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య వాంకుడోతు కళ్యాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## రెడ్డి మంగమ్మ మృతి బాధాకరం

-రమావత్ రవీంద్ర కుమార్

చింతపల్లి (ప్రభాతవార్త:

చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు రెడ్డి సైదులు ముదిరాజ్ తల్లి రెడ్డి మంగమ్మ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావతన రవీంద్ర నాయక్ అన్నారు. బుధవారం ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు సోనగంటి గోవర్ధనాచారి, సొసైటీ డైరెక్టర్ తిరుమణి పాపయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉలుపాల పురుషోత్తం రెడ్డి, మద్రు రామారావు, సిమర్ల శ్రీను యాదవ్, దాసరి తిరుపతయ్య, దాసరి ముత్తయ్య, రాశిక పాండయ్య, మొరుపోజు రాజు, వీరమల్ల వెంకటయ్య, వీరమల్ల జగదీష్ గౌడ్, ఉడుత శంకర్ యాదవ్, మెరిక శంకర్ రెడ్డి, పరమేష్, శివర్ల రమేష్, పంబాల చెన్నయ్య, గుణమోని మల్లేష్, సంగ సత్తయ్య, రెడ్డి గాలయ్య, రాశిక రామలింగం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## హోళియా దాసరి సంఘం ఆద్వర్యంలో శ్యామ్‌గౌడ్‌కు సత్కారం

బీబీనగర్, డిసెంబర్, 27 (ప్రభాతవార్త



బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామంలో హోళియా దాసరి సంఘానికి డిసిసి నాయకులు పోట్లోళ్ల శ్యామ్‌గౌడ్ తనవంతు సహాయంగా సొంత నిధులతో బోరు వేయించి మోటార్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంఘ అభివృద్ధికి సహకరించిన శ్యామ్‌గౌడ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండారి ఆగమయ్యగౌడ్, రక్షని కృష్ణ, అంబటి చంద్రయ్య, టంటం యాదగిరి, సిద్దగోని శ్రీకాంత్‌గౌడ్, బండారి వెంకటస్వామి, టంటం వెంకటనర్సు, తిరుపత్తి ఎల్లయ్య, రెండ్ల శంకర్, పోట్లోళ్ల అశోక్, బుయ్య సంతోష్‌గౌడ్, శ్రీనివాస్, సురేష్, శివ, లాలయ్య, మధు తదితరులున్నారు.

## వైభవంగా శ్రీఅయ్యప్ప స్వామి మహా పడిపూజ

మునుగోడు డిసెంబర్ 27 (ప్రభాతవార్త



మునుగోడు మండలకేంద్రంలోని శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయం ఎస్సీ కాలనీలో పోలె వెంకటేశ్వర్లు గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీఅయ్యప్ప స్వామి మహాపడిపూజను బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతిపూజ, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి పూజ,అమ్మవారి పూజ నిర్వహించి అష్టో త్తర శతనామావళి, ధూపం,నైవేద్యం,కర్పూరహారతి నిర్వహించి 18కలశాల పూజచేసి శ్రీఅయ్యప్పస్వామికి 18రకాల అభిషే కాలను చేశారు. పడిపూజ కార్యక్రమం,మంత్రపుష్పం, ఆత్మప్రదక్షణ, శ్రీఅయ్యప్ప స్వామి శరణుఘోష,భూతనాథ స్తోత్రరత్నావళి,మంగళహారతి నిర్వహించారు.కంజర శ్రీను గురుస్వామిచే పంచగిరిష భజనబృందంతో,ఆట పాటలతో ఈ ప్రాంతమంతా అయ్యప్ప నామస్మరణంతో మార్మోగింది. భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.అనంతరం ఉప సర్పంచ్ పందుల పవిత్ర శ్రీను ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహాపడి పూజదాతలు పోలెరాజు, పురుషోత్తం ,నాగరాజు, సంపత్‌కుమార్, స్వామి,అశోక్‌కుమార్, లింగస్వామి, ప్రేమలత,రేణుక, భాస్కర్,యాదయ్య, ఆలయపూజారులు శ్రీకాంతాచార్యులు,శ్రీనివాసాచారి, అయ్యప్పస్వాములు రమాశంకర్, లింగస్వామి, లక్ష్మణ్,శివయ్య, అశోక్, రాజేష్, నరేష్, సుధాకర్, రంజిత్, రవివర్మ, లోకేష్, మణికంఠ, భక్తులు తదితరులు పాల్గొ న్నారు.

## నేటి నుండి ప్రజాపాలన దరఖాస్తులు ప్రారంభం

చిట్యాల, డిసెంబర్ 27, (ప్రభాతవార్త:

ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఎంఆర్ఓ దశరథ తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వం తలపెట్టిన 6 గ్యారంటీల పథకం అమలు కోసం లబ్దిదారులు పథకాలను సంబంధించిన అర్హులు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. ప్రతి గ్రామంలో కేటాయించిన తేదిలలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని ఆయన ప్రజలకు వివరించారు. దరఖాస్తు స్వీకరణ కోసం తహశీల్దార్, ఎంపిడివోల ఆధ్వర్యంలో రెండు టీంలను ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ప్రతి 100 కుటుంబాలకు ఒక కౌంటర్ చొప్పున ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు ఆయన తెలిపారు. కౌంటర్ల వారిగా సిబ్బందిని కేటాయించినట్లు, కేటాయించిన గ్రామంలోని ప్రతి రోజు విధులు నిర్వహిస్తారని తెలిపారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# పంచాయతి కార్యదర్శి మృతితో విషాదం

గూడూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త
మండలంలోని తీగలవేణి గ్రామపంచాయతి కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న రామగిరి శ్రీనివాస్ ఈనెల 26 రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఉద్యోగ వర్గాలు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన విధులు నిర్వహించిన గ్రామాల్లో పలువురిని విశాదానికి గురిచేసింది. నర్సంపేటకు చెందిన రామగిరి శ్రీనివాస్ పదిహేనేళ్ల క్రితం గూడూరు గ్రామపంచాయతి కార్యదర్శిగా కొన్ని సంవత్సరాలు విధులు నిర్వహించాడు. ఆ తర్వాత అయోధ్యాపురం పంచాయితి కార్యదర్శిగా విధులు నిర్వహించి సంగెం మండలానికి బదిలీపై వెళ్లి అక్కడి నుండి దోర్నకల్, బయ్యారం మండలాల్లో పని చేసారు. ఆ తర్వాత తిరిగి గూడూరు మండలానికి బదిలీపై వచ్చిన శ్రీనివాస్ భూపతిపేట, అప్పరాజుపల్లి గ్రామాలలో పని చేసి ప్రస్తుతం తీగలవేణి పంచాయతి కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా ఈనెల 26 రాత్రి నర్సంపేట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీనివాస్ తీవ్రంగా గాయపడి మృతి చెందగా ఆ విషయం తెలుసు కున్న



మండల పరిషత్ ఉద్యోగులు, పంచాయతి కార్యదర్శులు, పంచాయతి సిబ్బంది దిగ్భ్రాంతికి గురయ్యారు. కాగా బుధవారం వీరంతా నర్సంపేటకు తరలివెళ్లి శ్రీనివాస్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ కరణ్‌సింగ్‌తో పాటు సిబ్బంది శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల ఖర్చు కింద ప్రభుత్వం ఇచ్చే మొత్తాన్ని వారికి అందజేసారు.

## పురుగులమందు తాగి ఆత్మహత్య

గూడూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త



మండలంలోని రాళ్లవాగు దస్రుతండాకు చెందిన బాదావత్ ఈరమ్మ (49) బుధవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. తండా వాసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. ఈరమ్మ గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో భాధపడుతూ ఆసుపత్రులలో చికిత్స పొందుతోంది. ఇటీవల శస్త్రచికిత్స కూడా చేయించుకున్న ఈరమ్మ శారీరకభాధలను భరించలేక ఇంట్లో పురుగులమందు తాగిందని, వెంటనే చికిత్సకై ఆసుపత్రికి తరలించగా ఆమె అప్పటికే మృతి చెందినట్లు చెప్పారని తండావాసులు తెలిపారు. కాగా కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించినట్లు గూడూరు పోలీసులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో తీగల వేణి గ్రామ కార్యదర్శి మృతి



నర్సంపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త
మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని తీగలవేణి గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ నర్సంపేట పట్టణ సమీపంలో మంగళవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వరంగల్ వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో మహేశ్వరం సమీపంలో గురు తెలియని వాహనం ఢీ కొట్టడంతో తలకు తీవ్ర గాయం కాగా అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన మహిళా సమన్వయ సమితి సభ్యులు



నర్సంపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త
నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డిని బుధవారం మహిళా సమన్వయ సమితి సభ్యులు గౌరవపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు రజనీ భారతి, కార్యదర్శి గొర్రె రాధ, ఎస్కే కాజాబీ, జాటోతు ఉష, సుంకరనేని జానకి, వజినపెల్లి శారద, కోమటి సరోజన, తక్కెళ్లపల్లి ఉమాదేవి, ఎస్‌కె వహీదా, గోపాలపు పద్మ, వడ్లకొండ స్వరూప, ముత్యాల జ్యోతి, కాజీపేట అనిత, శంకరబోయిన యశోద, సుందరగిరి పుష్పలీల, బొంకూరు హైమా, దాసరి రమణ, చిప్ప మంజుల, మండల కాంతమ్మ, ఒడెల రాజేశ్వరి, పావని, మహిళా సమన్వయ సమితి మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌కు ప్రజాసంఘాలు,విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఘన సన్మానం



నర్సంపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త
ఇటీవల కాలంలో నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలకు విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మల్లం నవీన్‌ని ప్రజా సంఘాల నాయకులు డాక్టర్ గద్ద వెంకటేశ్వర్లు, ఎంఎస్‌పి వరంగల్ జిల్లా అధ్యక్షులు కల్లపెల్లి ప్రణయ్‌దీప్ మాదిగ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెళ్లి శాలువా బొకేతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి కోసం తమరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటి వీరప్రకాష్, ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్, శ్రీకాంత్, మనోహర్, ప్రదీప్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## పూడికతీత పనులు ప్రారంభం



నల్లబెల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త
మండలంలోని గోవిందపూర్‌శివారులో నల్లమట్ మత్తడి నుండి పంట కాల్వల పూడికతీత పనులను ఆయకట్టు రైతులకు రెండో పంటకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో వారి స్పెషల్ గ్రాంట్ నుండి సుమారు 8లక్షల రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభించాలని నర్సంపేట శాసన సభ్యులు మాధవరెడ్డి ఆదేశించడంతో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి, ఐబి డీఈ రవి, ఏఈఈ పవిత్ర పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌లు వైనాల అశోక్, ఇస్తారు శేఖర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురుషోత్తం సురేష్, నాయకులు పూల్‌సింగ్, ఉపేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు అజ్మీర తిరుపతి, ఒల్లే పైడి, చెంచు కుమారస్వామి, బైరి వెంకన్న, నాయకులు సుదర్శన్, రవీందర్‌రావు, మొగిళి వెంకటేశ్వర్లు, అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతిని కలిసిన కళాకారులు



నర్సంపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త
ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు టీం లీడర్ నెల్లూట్ల సుమన్ తాళ్ల సునీల్ పడిదం రాజేందర్ యోచన బరిగెల రవీందర్, గాదెపాక బాబు తదితరులు పాల్గొన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఆరు గ్యారంటీ పథకాలను పల్లె పల్లెనా ప్రచారం చేసి ప్రజలను చైతన్య పరుస్తామని అన్నారు. టీమ్ లీడర్ నెల్లూట్ల సుమన్, తాళ్ల సునీల్, పడిదం రాజేందర్, యోచన, బరిగెల రవీందర్,బాబు పాల్గొన్నారు.

## గ్రామాలవారిగా ప్రజాపాలన వివరాలు ఇవే

చెన్నారావుపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త
ప్రజాపాలన కార్యక్రమం మండలంలోని గ్రామాల వారిగా నిర్వహించే తేదీల వివరాలను ఎంపిడివో భారతి వెల్లడించారు. ఈ నెల 28న అమీనాబాద్ ఉప్పరపల్లి, కోనాపురం, కాల్‌నాయక్‌తండా అలాగే 29న పాపయ్యపేట, జీడిగడ్డతండా, ఖాదర్‌పేట, గొల్లపల్లి, 30న బోజ్యర్వు, అక్కల్‌చెడ, లింగగిరి అలాగే జనవరి 2న అమృతండా, ధర్మతండా, జల్లి, కందిగడ్డతండా, 3న బోడమాణిక్యతండా, తోపనగడ్డతండా, శంకరం తండా, బాపునగర్, పదహారుచింతల్‌తండా, నాలుగున పుల్లయ్యబోడు తండా, లింగాపురం, చెరువుకొమ్ముతండా, అమృతండా, 5న జోజిపేట నారాయణతండా, సూర్యపేటతండా, గొల్లబామతండా, పత్తినాయక్‌తండా, 6న ఎల్లాయిగూడెం, చెన్నారావుపేట, తిమ్మరాయినిపహాడ్ గ్రామాల వారిగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 8 నుండి 12గంటల వరకు తిరిగి 2 నుండి 6గంటల వరకు నిర్వహించాలని ఎంపిడివో పేర్కొన్నారు. ఇందుకు పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉంటూ తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.

## నేతకాని కులస్థులు ఐకమత్యంతో ముందుకు సాగాలి

-బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి జాడీ బాలారెడ్డి

కాటారం, డిసెంబర్ 27, ప్రభాతవార్త



నేతకాని కులస్తులు ఐకమత్యంతో ముందుకు సాగాలని బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి జాడీ బాలారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కాటారం మండలకేంద్రంలోని నేతకాని కులసంఘ నాయకులతో బాలారెడ్డి కలిసి మాట్లాడారు. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో నేతకాని కులానికి చెందిన నేతకాని ఓటర్లు 2.5లక్షల ఓట్లు కలిగి ఉన్నారని, నేతకాని కులస్తులు ఐకమత్యంతో ముందుకెళ్లాలని అన్నారు. నేతకాని కులస్థులను బిజేపి అధిష్ఠానం గుర్తించి పెద్దపల్లి పార్లమెంట్‌కు బిజేపి పార్టీ నుండి పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరారు. నేతకాని కులస్థులు రాజకీయంగా ఎదుగుదలకు బిజేపి పార్టీ సహకరించాలని అన్నారు. నేతకానీలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో ఎస్సీ ఉపకులాల అధ్యక్షులు కామర లక్ష్మణ్ నేతకాని, నాయకులు కొండగొర్ల గట్టయ్య, దుర్గం తిరుపతి, కొండగొర్ల అర్జున్, కోండగోర్ల రవి, బాడిశ సమ్మయ్య, గంట మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

మహాముత్తారం, డిసెంబర్ 27, ప్రభాతవార్త



మహాముత్తారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మీ లబ్దిదారులకు మంజూరైన 61చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా జడ్పీ ఫ్లోర్ లీడర్, జడ్పీటీసీ లింగమల్ల శారధ-దుర్గయ్య హాజరయ్యారు. ఈకార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, నాయబ్ తాసిల్దార్ సందీప్, నర్సింగాపూర్ సర్పంచ్ లక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.
సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో సింగరేణి ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఏరియాలోని ఆరు పోలింగ్ కేంద్రాలలో కార్మికులు ఓటు హక్కును వినియోగించు కునేందుకు బారులు తీరారు. ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. ఏరియాలోని ఆరు పోలింగ్ బూత్‌లలో 7 ఎల్ఈపి గని బూత్ వద్ద 66 ఓట్లకు గాను 60 ఓట్లతో 91శాతం, వకీలుపల్లి గనిలో 865 ఓట్లకు గాను 811 ఓట్లతో 94శాతం, కృషి భవన్‌లో 1081 ఓట్లకు గాను 1025 ఓట్లతో 95శాతం, ఓసిపి 3 పిఓ ఆఫీసులో 788 ఓట్లకు గాను 751 ఓట్లతో 95శాతం, ఓసిపి 3 సిహెచ్‌పిలో 298 ఓట్లకు గాను 288 ఓట్లతో 97శాతం, అమటిలో 458 ఓట్లకు గాను 431 ఓట్లతో 94శాతం మొత్తంగా 3,556 ఓట్లకు గాను 3369 ఓట్లతో



94.74శాతం ఓట్లు పోలయ్యాయి. రాత్రి 7గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభించి, రాత్రి 12గంటల లోపు ఫలితాలు వెల్లడిం చనున్నారు. ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగ కుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు.

# యాజమానులు లేబర్ కార్మికులకు పిఎఫ్ తప్పనిసరిగా చేయించాలి

**- ప్రావిడెంట్ ఫండ్‌పై అవగాహన సదస్సు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



నిధి ఆప్కే నికాత్ పిఎఫ్ మీ ముందుకు కార్యక్రమం ద్వారా కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్‌పై అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. పెద్దపల్లి రైల్వే స్టేషన్ ఆవరణలోని రైల్వే గూడ్స్ షెడ్ కార్యాలయంలో బుధవారం పెద్దపల్లి రైల్వే హమాలీ కో ఆపరేటివ్ సొసైటీ సభ్యులకు ప్రావి డెంట్ ఫండ్ ఆవశ్యకత, కార్మికులకు భద్రత, భరో సా, పిఎఫ్ ఎన్రోల్మెంట్, ఈసిఆర్ పలు అంశాలపై కరీంనగర్ రీజనల్ పిఎఫ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఏనుగు మోహన్ రెడ్డి అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఏనుగు మోహన్ రెడ్డి మాట్లాడుతూ వివిధ సంస్థలు, ప్రదేశాలలో పని చేసే కార్మికులు పిఎఫ్‌పై అవగాహన కలిగి ఉండా లని, యాజమానులు కార్మికులకు తప్పకుండా పిఎఫ్ చేయించాలని, ప్రమాదవశాత్తు కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగినట్లయితే వారి కుటుంబం రోడ్డున పకుండా పిఎఫ్ భద్రత ఇస్తుందని అన్నారు. పిఎఫ్ పెన్షన్ దారులు జీవన్ ప్రమాణం తీసుకోవాలని, ఈసిఆర్ ఎన్రోల్మెంట్‌పై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎ.వెంకట్ రెడ్డి, జంగా సంపత్, పిఎఫ్ సంబంధిత అంశాలపై సందేహాలను నివృత్తి చేస్తూ పలు అంశాలపై కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి జంగా సంపత్ యాదవ్, ఉపాధ్యక్షులు చిట్టబోయిన మోహన్, డైరెక్టర్లు పాలేటి వెంకటేష్, శ్రీశైలం, దాగటి రవి, పెద్ద మనుషులు సలేంద్ర రాజు, తోకల సతీష్, తోకల వెంకటేష్, అధిక సంఖ్యలో హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ట్రినిటి డిప్లమా విద్యార్థులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.
పెద్దపల్లి పట్టణంలోని ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న డిప్లమా విద్యార్థులు బాలురు, బాలికలు ఈ నెల 22, 23న జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి డిస్టిక్ లెవెల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ సందర్భంగా వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించగా, అందులో కబడ్డీ పోటీల్లో పాల్గొని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రెండోస్థానంలో గెలిచి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఫిబ్రవరి నెల 2, 3 వరకు జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ట్రినిటి విద్యా సంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ట్రినిటి విద్యా సంస్థలో చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యతను ఇస్తామని, ఆటలు ఆడటం ద్వారా విద్యార్థులలో మానసిక ఉల్లాసం పెరిగి చదువు పట్ల ఆసక్తి పెంపొందించడం కోసం ఇది దోహద పడుతుందని, విద్యార్థులు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. అనంతరం డిస్టిక్ లెవెల్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్ నిర్వహకులచే ట్రోఫీలు, బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్



డాక్టర్ మణిగణేష్, అకాడమీక్ డైరెక్టర్ అశోక్ కుమార్, ఏవో సురేష్, నటరాజన్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

# నేటి నుంచి మండలంలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

పాలకుర్తి, ప్రభాతవార్త.
మండలంలో నేటి నుంచి ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ నిర్వహణకు అధికారులు రంగం సిద్ధం చేశారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ నెల 28వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు సంబంధించిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణలో భాగంగా పాలకుర్తి మండలంలో అన్ని గ్రామాల్లో ఏర్పాట్లను పూర్తి చేశారు. గురువారం జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి రామగుండం శాసన సభ్యుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ హాజరు కానున్నారు. పాలకుర్తిలో గని, రామారావుపల్లెలో జరిగే ప్రజా పాలన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యే అవకాశాలున్నాయి. షెడ్యూల్ ప్రకారం అధికారులు గురువారం ఈసాలతక్కళ్లపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో ప్రజా పాలన సభలను నిర్వహించనున్నారు. మిగతా గ్రామాల్లో రేపటి నుంచి దరఖాస్తులను ప్రజా పాలన సిబ్బంది ఇంటింటికి అందజేయనున్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలుకు ఒకే దరఖాస్తు ఉండటం గమనార్హం. ఆరు గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు తమ ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులు పేర్కొంటున్నారు. పాలకుర్తి మండలంలో జరిగే ప్రజా పాలన సభలను ఆయా గ్రామాల సర్పంచ్‌లతో కలిసి తహశీల్దార్ జ్యోతి, ఎంపిడిఓ లలిత సమన్వయం చేయనున్నారు.

# గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

మల్లాపూర్ - ప్రభాతవార్త :
మండలంలోని వెంపల్లి గ్రామానికి చెందిన కలాలి ఎల్లవ్వ(80) అనారోగ్యం కారణంగా బుధవారం మృతి చెందగా మృతుని కుటుంబానికి గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో రూ.10వేలను మంగళవారం ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిట్ల సరోజన, వార్డు సభ్యులు రూప, కారోబార్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు : ఆర్డీఓ

చౌటుప్పల్, డిసెంబర్, 27 ప్రభాతవార్త



జుప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని చౌటుప్పల్ ఆర్డిఓ జగన్నాథరావు హెచ్చరించారు. వలిగొండ రోడ్డులో గల సర్వే నెం. 113,114లో అన్యాక్రమం అవుతున్న ప్రభుత్వ భూమిలో బుధవారం ఆర్డిఓ సందర్శించి హద్దురాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది రోజులోల ప్రభుత్వభూమిని పూర్తిగా సర్వే చేయించి ప్రభుత్వ భూములను పరిరక్షిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

# మృతుల కుటుంబాలకు హార్థిక చేయూత

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని మాందాపురం గ్రామానికి చెందిన పల్లపు నరసింహా మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సోలిపురం వెంకట్ రెడ్డి బుధవారం అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కుసంగి స్వామి, దంతూరి అంజయ్య, కుసంగి మల్లయ్య, పల్లపు చంద్రయ్య, కుసంగి రాములు, గాలయ్య, కలకోటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని లింగరాజు పల్లి గ్రామానికి చెందిన గుడికి చక్రపాణి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వైద్య ఖర్చుల నిమిత్తం స్థానిక బీఆర్ఎస్ నాయకుడు బొడిగ లింగస్వామి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గంగాధరి శ్రీరాములు, గోపగోని ధానయ్య, ఎర్ర మహేష్, దంతూరి వెంకటేశం, గోపగోని నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన దాత ఎక్కల దేవి రమేష్

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేటలోని అతి పురాతన మహిమగల కోరిన కోర్కెలు తీర్చే శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన దాత ఎక్కలదేవి రమేష్ బుధవారం మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ అష్టోత్తర పూజలను నిర్వహించి ఆశీర్వచనం చేశారు. ఆలయంలో చేపడుతున్న ప్రత్యేక పూజలను ఆధ్యాత్మిక కార్యకలాపాల పట్ల సంతోషం వ్యక్తం చేసి ప్రత్యేకంగా అభినందించారు. ఆలయంలో అవసరమైన ప్రత్యేక బీరువాను బహూకరించనున్నట్లు చెప్పారు. దాత ఎక్కలదేవి రమేష్‌కు ట్రస్ట్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలి

### లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

### మండల సభలో ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

**నడిగూడెం, డిసెంబర్ 27 ప్రభాతవార్త :** ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలని, లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని, పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సభలో ఆమె మాట్లాడారు. ప్రజా పాలనలో ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించిన అనంతరం ఎంపిక విషయంలో అర్హతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అధికారులు రాజకీయాలకు తావివ్వకుండా పారదర్శకంగా లబ్దిదారులను ఎంపిక చేయాలని లేని పక్షంలో చర్యలు తప్పవన్నారు. నీతి, నిజాయితీగా పనిచేయాలన్నారు. ప్రజా పాలన అందించాలన్నారు. గతంలో లాగా అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు అవకాశం ఇవ్వవద్దని సూచించారు. గ్రామాల్లో ఏ సమస ్యలున్నా తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి కూడా సమస్యలను తీసుకెళ్లి వెంటనే పరిష్కరించేందుకు తోడ్పడతానన్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు గ్రామాల్లో ఏ సమస్యలున్నాయో గుర్తించి లిఖితపూర్వకంగా తనకు అందజేస్తే నిధులు మంజూరు చేయిస్తానన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు అభివృద్ధిపై దృష్టిసారించాలన్నారు. వృద్ధాప్య పెన్షన్లు కూడా వ ం ం జూ ం ం చేయిస్తాననా న్నరు. ప్రజా పాలన విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషి చే య ా ల న్నా ర ు. అధికారులు గ్రామాలకు వస్తున్నందున సమస్యలను తెలియపర్చి పరిష్కరించుకోవాలన్నారు. పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామన్నారు. వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానన్నారు. వివిధ శాఖల అధికారులు నివేదికలను చదివి వినిపించారు. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బడేటి వెంకటేశ్వర్లు యాదవ్, ఎంపిడివో సయ్యద్ ఇమామ్, సర్పంచ్‌లు గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, గుర్రం నీలిమా గాంధీ, బెల్లంకొండ హనుమయ్య, దేవబత్తిని వెంకటనర్స య్య, వట్టికూటి చంద్రయ్య, ముస్కు వీరస్వామి, వెంకటరెడ్డి, మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి, పగడాల పద ్మ ప్రభాకర్‌రెడ్డి, ఎంపిటిసిలు గుండు శ్రీనివాస్, గార్లపాటి మాలతి శ్రీనివాసరెడ్డి, నర్సి రెడ్డి, వ్యవసాయాధికారి రాజగోపాల్‌రావు, ఎఇలు సైదా, రంగారావు, దుర్గయ్య, ఇర్ఫాన్, సత్యనారాయణ, ఎంపివో లింగారెడ్డి, ఎంఈవో సలీం షరీఫ్, ఎపిఎం రామలక్ష్మి, ఎపీవో నగేష్, వైద్యాధికారి లక్ష్మీప్రసన్న, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ముత్యాలరావు, ఆర్ఐ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం మొదటిసారిగా మండల పరిషత్‌కు వచ్చిన సందర్భంగా పదా ్మవతిరెడ్డిని కార్యాలయ సిబ్బంది, పలువురు అధికారులు ఘనంగా సన్మానించారు. కార్యాలయ ఆవరణలో పౌర సన్మానం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పద్మావతిరెడ్డిని ఘనంగా సన్మానించారు. వివిధ గ్రామాల నుండి పార్టీ నాయకులు, శ్రేణులు వచ్చి సన్మానించి ఆమెను అభినందించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శ ఏపూరి సుధీర్, నాయకులు వల్లపురెడ్డి సురేందర్‌రెడ్డి, పల్లా యుగంధర్‌రెడ్డి, కిన్నెర నాగయ్య, పందిరి వెంకటరెడ్డి, బాణాల నాగరాజు, గుండు విజయరామారావు, రేపాల పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన గ్రామ సభలను పారదర్శకంగా నిర్వహించాలి

### పిడి రాజ్‌కుమార్

త్రిపురారం, 27డిసెంబర్, ప్రభాతవార్త:



ప్రగతిపథం, సకల జన హితం, మన ప్రజా ప్రభుత్వ లక్ష్యంగా చేపడుతున్న ప్రజా పాలన గ్రామ సభలను పారదర్శకంగా నిర్వహించాలని నాగార్జున సాగర్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి, హౌసింగ్ పిడి రాజ్‌కుమార్ అన్నారు. ఈ నెల 28నుండి జనవరి 6వరకు (డిసెంబర్ 31,జనవరి1 ప్రభుత్వ సెలవులను మినహాయించుకుని) నిర్వహించనున్న ప్రజా పాలన సన్నాహక సమావేశంలో భాగంగా బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిపి అనుమలు పాండమ్మ అధ్యక్షతన నిర్వహించిన బృంద నాయకులు,అధికారుల అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిర్ణీత దేదీలలో ప్రతి గ్రామ పంచాయతీలో ప్రభుత్వం నిర్ధేశించిన 6గ్యారెంటీలలో భాగంగా లబ్దిదారుల నుండి మహాలక్ష్మి,రైతు భరోసా, గృహజ్యోతి,ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకంలో లబ్ది పొందేందుకు అర్హులైన లబ్దిదారులనుండి నిర్ణీత నమూనాలో ఉచితంగా అందజేసిన ఫారాలతోపాటు అవసరమైన ధ్రువపత్రాలను జత చేసి గ్రామసభలో సంబందిత అధికారులకు సమర్పించాలన్నారు. గ్రామసభల నిర్వహణకు లబ్దిదారులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అవసరమైన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మండలంలోని 32 గ్రామ పంచాయతీలలో నాలుగు బృందాల ఆధ్వర్యంలో అధికారులు నివాస గృహాలకు అనుగుణంగా ప్రతి వంద కుటుంబాలకు ఒక కౌంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాలలో నిర్ణీత సమయంలో గ్రామసభలు ముగిసినప్పటికీ జనవరి 6 వరకు సంబందిత పంచాయతీ కార్యదర్శికి తమ ధరఖాస్తులను అందజేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఉపాధిహామి మిర్యాలగూడ క్లస్టర్ ఏపిడి నాగయ్య,ఎంపిడివో అలివేలు మంగమ్మ, తహసీల్దార్ గాజుల ప్రమీల, ఎంపిఓ ధూపాటి భిక్షం రాజు, పిఆర్ ఏఈ వెంకట్‌రెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు సత్యప్రభ, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు గుండెబోయిన సైదులు యాదవ్, ఒంగూరి ఝాన్సీ,ఏపివో శ్యామల, ఏపిఎం అశోక్ కుమార్, వివిద శాఖల అధికారులు , సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

# ప్రజాపాలనను పేదలకు చేరువ చేయాలి





### -మహిళలకు, వృద్దులకు ప్రత్యేక కౌంటర్లతో దరఖాస్తులు స్వీకరించాలి

### మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్‌అర్

**మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త :** ప్రజాపాలన ఉద్దేశ్యాన్ని అధికారులు పేద ప్రజలకు చేరువ చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడి (బిఎల్‌అర్) అన్నారు. బుధవారం మిర్యాలగూడ పరిషత్ కార్యాలయంలోని రైతువేదికలో నియోజకవర్గస్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో అయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రతి పేదకు చేర్చడంలో అధికారుల పనితీరుకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందన్నారు. ప్రభుత్వ పథకాలను పేదలకు చేర్చడంలో అధికారులు వారధిగా ఉండాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న 6 గ్యారంటి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రణాళికాబద్ధంగా దరఖాస్తులు స్వీకరించి వాటి ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలన్నారు. అందులో భాగంగా 28 నుండి వచ్చేల నెల 6 వరకు జరిగే ప్రజాపాలన కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. పార్టీలకతీతంగా దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి, మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి,ప్రజాపాలన స్పెషల్ అధికారులు జూలకంటి వెంకట్‌రెడ్డి, బొల్లారం బిక్షపతి, మక్బూల్‌అహ్మద్, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్‌రావు, వివిధ మండలాల ఎంపిడిఓలు, పంచాయతీరాజ్ ఎఇలు చిల్లంచర్ల అదినారాయణ, మౌనిక, ఎంఇఓ బాలాజీనాయక్, వివిశాఖ అధికారులు, ఎంపిడిఓ కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, సిఐలు రాఘవేందర్, నర్సింహ్మారావు, అర్ఐ శ్యామ్, ఎపిఓ వీరారెడ్డి, సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ మండలంలో ప్రజాపాలన తేదీ వివరాలు: ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి**

మిర్యాలగూడ మండలంలోని ప్రజాపాలన ఈనెల 28 నుండి జనవరి 6 వరకు గ్రామసభలలో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం, రైతుభరోసా పథకం, గృహజ్యోతి పథకం, ఇందిరమ్మ ఇండ్లు పథకం, చేయూత పథకాలకు తప్పని సరిగా రేషన్‌కార్డు, అదార్‌కార్డు జీరాక్స్‌లతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 28న తక్కెళ్లపాడ్‌తండా, కొత్తపేట, రుద్రారం, కుంటకిందితండా, జాలుబాయితండా, 29న ఉట్లపల్లి, శ్రీనివాస్‌నగర్, గూడూరు, ముల్కకాలువ, తక్కెళ్లపాడ్, దుబ్బతండా, 30న తడకమళ్ల, తుంగపహాడ్, అలగడప, ఐలాపురం, చింతపల్లి, జనవరి 2న యాద్గార్‌పల్లి, వెంకటాద్రిపాలెం, కొత్తగూడెం, రాయినిపాలెం, గోగువారిగూడెం, 3న లావుడితండా, జంకుతండా, కిష్టాపురం, సుబ్బారెడ్డిగూడెం, అన్నారం, 4న దొండవారిగూడెం, జప్తివీరప్పగూడెం, కాల్వపల్లి, అవంతీపురం, చిల్లాపురం, జేత్యాతండా, కాల్వపల్లితండా, 5న వాటర్‌ట్యాంక్‌తండా, ధీరావత్‌తండా, బాదలాపురం, టీక్యాతండా, భల్లునాయక్‌తండా, సామ్యగానితండా, సీత్యాతండా, 6న కురియతండా, జాటవత్‌తండా, లక్ష్మీపురం, హట్యాతండా, భాగ్యగోపసముద్రంతండా, బోట్యానాయక్‌తండాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## నేషనల్ ప్రెసిడెంట్ అప్రిసియేషన్ అవార్డు అందుకున్న డాక్టర్ పుల్లారావు



**నల్లగొండ అర్బన్, డిసెంబర్ 27,ప్రభాతవార్త:** నేషనల్ ప్రసిడెంట్ అప్రిసియేషన్ అవార్డును బుధవారం కేళరలోని త్రివేంద్రం పట్టణంలో నిర్వహించిన 98వ అఖిలభారత ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కాన్ఫరెన్స్‌లో నల్లగొండ పట్టణం చెందిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నీలగిరి బ్రాంచ్ మాజీ ప్రసిడెంట్, తెలంగాణ స్టేట్ మాజీ వైస్ ప్రసిడెంట్ సిహెచ్ పుల్లారావు నేషనల్ ప్రసిడెంట్ అప్రిసియేషన్ అవార్డును కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరై విజయన్, ఏఎంఏ అశోక్‌ల చేతుల మీదుగా అందుకున్నారు. రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్ పుల్లారావు చేపట్టిన సామాజిక కార్యక్రమాల ద్వారా అదించినటువంటి సేవలకు గాను గుర్తింపుగా ఈ ఆవార్డు పొందారు. ఈ అవార్డు నేషనల్ ప్రసిడెంట్ సుజిత్ కుమార్ అగర్వాల్, మాజీ ప్రసిడెంట్ సహజ ఆనంద్‌ప్రసాద్, అధ్యక్షునిగా ఎన్నికైనటువంటి అశోక్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు. గతలంలో డాక్టర్ పుల్లారావుకు గవర్నర్ నేషనల్ ఐయంఏ ప్రసిడెంట్ రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే ఎంపి,కలెక్టర్ల చేతుల మీదుగా అనేక సేవా కార్యక్రమాలు సామాజిక కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు ఉచిత క్యాంప్‌లు ఉచిత నేత్ర చికిత్స శిబిరాలు, ఉచిత హెల్త్ క్యాంపులు, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. అనేక సంవత్సరాలుగా ఐఎంఏ లైన్స్‌క్లబ్, ఇండియన్ రెడ్‌క్రాస్, స్పోర్ట్స్ వాకర్స్ సీనియర్ సిటిజన్స్, రిటైర్డ్ ఎంప్లాయిస్, అనేక ఎన్జీవోల ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. సందర్భంగా అవార్డు అందుకున్నం దుకు పలువురు డాక్టర్లు పలువురు శ్రేయోభిలాషులు వారిని అభినందిం చారు. ఈ అవార్డు రావడానికి డాక్టర్ రవీందర్‌రెడ్డి, డాక్టర్ గుత్తా సురేష్, డాక్టర్ సంపత్ రావు, గట్టు శ్రీనివాసులు,డాక్టర్ లింగమూర్తి, డాక్టర్ విజయ రావు, డాక్టర్ అలీమ్, దోహదపడ్డారు. ఈ కార్యక్రమంలో దయాల్ సింగ్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ రామ్ కిరణ్,డాక్టర్ వసంత కుమారి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

### డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్

నల్లగొండ అర్బన్, డిసెంబర్ 27,(ప్రభాతవార్త): కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాలని డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని మండల కేంద్రాలు, పట్టణ కేంద్రాలలో పార్టీ మండల, పట్టణ అధ్యక్షులంతా పార్టీ జెండాను ఎగురవేయాలని పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఈనెల 28న నిర్వహించే కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, పార్టీ అనుబంధ నాయకులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నేడు డిండిలో ప్రజాపాలన కార్యక్రమం

డిండి, డిసెంబర్ 27,(ప్రభాతవార్త): ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణ యందు గురువారం ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించబడనని డిండి గ్రామ సర్పంచి మేకల సాయమ్మ కాశన్న,పంచాయతీ కార్యదర్శి సతీష్ చంద్ర తెలిపారు. ఈసందర్బంగా వారు వివరాలను తెలుపుతూ ఈ సభలు ఈనెల 28వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు ఉదయం



8.గంటలనుంచి సాయంత్రం4 గంటల వరకు నిర్వహించ బడనున్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజా పాలనకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించబడునని,మొదటి రోజు కార్య క్రమం ప్రారంభముున్నందున దరఖాస్తుపత్రాలు బిఎల్ఓలు, విఓఎ, ఆశావర్కర్ల వద్ద ఉంటాయన్నారు. కావున సంబంధిత పంపిణీదారుల దగ్గరి నుంచి మీ యొక్క రేషన్ కార్డు నెంబరు వేయించుకొని ఒక రేషన్ కార్డుకి ఒక దరఖాస్తు ఫామే తీసుకొని వెళ్లవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## జనవరి రెండు వరకు మున్సిపాలిటీలో ప్రజాపాలన దరఖాస్తులు

చిట్యాల, డిసెంబర్ 27,(ప్రభాతవార్త): నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల పథకం అమలు కోసం అర్హులైన వారి నుండి ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకోవచ్చని కమిషనర్ రామ్‌దుర్గా రెడ్డి తెలిపారు. ఈనెల 28 నుండి జనవరి 2 వరకు మున్సిపాలిటీలో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. గురువారం ఒకటో వార్డు శివనేనిగూడెంలోని పాత గ్రామ పంచాయతీ బిల్డింగ్, రెండు వార్డు ప్రైమరీ స్కూల్, మూడోవార్డు స్థానిక జెడ్పి హైస్కూల్‌ని అంగన్వాడీ కేంద్రం, ఈనెల 29న 4వార్డు షాదిఖానా, 5 వార్డు సింగిల్ విండో కార్యాలయంలో, 6వ వార్డు వెంకటాపురంలోని ప్రాథమిక పాఠశాల, ఈనెల 30న స్త్రీ శక్తి భవనంలో, జనవరి రెండున 10వార్డు కమ్యూనిటీ హాల్ నందు, 11వార్డు అంగన్వాడీ సెంటర్లో, 12వార్డు స్థానిక జెడ్పి హైస్కూల్లో లబ్ధిదారుల నుండి దరఖాస్తుల స్వీకరిస్తామని ఆయన వివరించారు.

# ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి





హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 27: ఈనెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు అనుముల మండలంలో జరిగే ప్రజాపాలన కార్య క్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ పీడీ రాజ్‌కుమార్, అనుముల మండల ఎంపీపీ పేర్ల సుమతి పురుషోత్తం అన్నారు. బుధవారం పట్టణంలోని రైతు వేదిక, మండల పరిషత్ కార్యాలయంలో వేరువేరుగా నిర్వహించిన వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశంలో వారు మాట్లాడారు. అనుముల మండలంలో ఈనెల 28వ తేదీ నుంచి జనవరి 6 వరకు నిర్వహించే గ్రామ సభల షెడ్యూల్ 28న హజారిగూడెం, కొత్తపల్లి, 29న పంగవానికుంట, పంగవాని కుంటతండా, నాయుడుపాలెం, 30న చల్మారెడ్డి గూడెం, కొట్టాల, మదారిగూడెం,జనవరి 2న చింతగూడెం, పేరూరు, రామడుగు, 3న కొరివేని గూడెం, యాచారం, 4న మారేపల్లి, వీర్లగడ్డతండా, 5న అన్నారం, ముక్కమాల, పులిమామిడి, 6న పాలెం, శ్రీనాథపురం, తిమ్మా పురం గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. 6 గ్యారెంటీల్లో భాగంగా ప్రతి ఒక్కరి నుంచి గ్రామసభల్లో దరఖాస్తులు తీసుకుంటా మన్నారు. ప్రతి రోజు రెండు విడతలుగా ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు మధ్యాహ్నం 2 గంటల గంటల నుంచి 6 గంటల వరకు సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, వైస్ ఎంపీపీ మాలే అరుణసత్యనారాయణరెడ్డి, ఎంపీడీవో లక్ష్మి, తహసీల్దార్ జయశ్రీ, ఎంపీవో వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు చింతల చంద్రారెడ్డి, వర్ర వెంకట్‌రెడ్డి, అన్నెపాక శ్రీను, గౌని సుధారాణి రాజారమేష్‌యాదవ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో:** ఈనెల 28నుంచి జనవరి 6 వరకు హాలియా మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో జరిగే ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని హాలియా మున్సిపాలిటీ కమిషనర్ కందిమళ్ల వీరారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ కార్యాలయంలో వార్డు అధికారులు, అంగన్‌వాడీ, మెప్మా, ఆర్‌పీ, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. హాలియా మున్సి పాలిటీ పరిధిలోని 12 వార్డుల్లో ఈనెల 28 నుంచి 6వ తేదీ వరకు వార్డుల్లో సభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించ నున్నట్లు తెలిపారు. నిర్దేశించిన దరఖాస్తు ఫారాలను లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈధర ఖాస్తులు నింపి 8 రోజుల్లో అందించి రశీదు పొందాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సంబంధింత దరఖాస్తులను ఆన్‌లైన్‌లో పొందుపరిచినట్లు తెలిపారు. సమావేశంలో కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలందరు ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### :ఎంపిడివో ఆజ్మీరా దేవిక



పెద్దఅడిశర్లపల్లి,డిసెంబర్27,(ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని మండలంలోని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో ఆజ్మీరా దేవిక బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు,మండలంలోని 31 గ్రామ పంచాయతీలలో నాలుగు టీమ్‌లుగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది,ఈనెల 28 నుంచి 6వ తేది వరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభల ద్వారా ప్రభుత్వం చేపడుతున్న ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి పథకం, రైతుభరోసా పథకం,ఇందిరమ్మఇళ్ల పథకం,చేయూత పథకం, రేషన్‌కార్డులకు సంబందించిన వాటిపైన గ్రామాలలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది,మొదటి రోజు 28తేదీన అక్కంపల్లి, బాలాజీ నగర్‌తండా, పిఏపల్లి, చిల్కమర్రి గ్రామ పంచాయతీలో రెండోవ రోజు 29 తేదిన అంగడిపేట, అజ్మాపురం, కేశంనేనిపల్లి, పుట్టంగండి గ్రామ పంచాయతీలో మూడోవ రోజు 30వ తేదిన కోదండపురం, మేడారం, పోల్కంపల్లి, వద్దిపట్ల గ్రామపంచాయతీలో, నాలుగోవ రోజు 2తేదిన గుడిపల్లి, పెద్దగట్టుతండ, రాంపురం,తిరుమలగిరి గ్రామ పంచాయతీలో, ఐదోవ రోజు 3వ తేదిన దుగ్యాల,గనిపల్లి, మల్లాపురం, మునావత్‌తండా, ఆరోవ రోజు 4వతేదిన జీ, భీమనపల్లి, నంభాపురం, రోళ్లకల్, యర్రకుంటతండా గ్రామ పంచాయతీలో ఏడోవరోజు 5వ తేదిన చింతల్‌తండా, ఘాట్‌నెమలిపురం, పెద్దగుమ్మడం, ఎనిమిదోవ రోజు 6వ తేదిన ఘనపురం, మదాపురం, నక్కలపె ంటతండా, వడమటితండా గ్రామపంచాయతీలో ఉదయం 8గంటల సమయం నుండి సాయంత్రం 6గంటల సమయం వరకు గ్రామపంచాయతీ కార్యలయంలో అధికారులు టీమ్‌లుగా ఏర్పడి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుంది,మండలంలోని ప్రజలందరు తమ గ్రామపంచాయతీలో నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

# ప్రజా పాలనతో పేదల సంక్షేమం

...నేటినుంచి ప్రజా పాలన ధరఖాస్తులను స్వీకరించాలి

... అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందాలి

...క్షేత్రస్థాయిలో కార్యక్రమం అమలు చేసేందుకు నియోజకవర్గ యంత్రాంగమంతా సమాయత్తం కావాలి

...ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ,27డిసెంబర్,(ప్రభాతవార్త): అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేవిదంగా కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని అమలు చేసేందుకు నియోజకవర్గ యంత్రాంగమంతా సమాయత్తం కావాలని ,ప్రజలకు ధరఖాస్తు ఫారాలు అందించి వారు నింపుకుని గ్రామ సభకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అధికారులను ఆదేశించారు.ప్రజా పాలనపై బుధవారం పట్టణంలో అంబేద్కర్ భవన్‌లో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, అధికారులతో ప్రజా పాలన ఆరు గ్యారెంటీలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడేతూ ఆరు గ్యారెంటీలు అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని ,వాటిని ప్రజలకు అర్థమయ్యేలా వివరించి , ధరఖాస్తులను స్వీకరించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. సభ ఎల్లప్పుడు నిర్వహిస్తున్నామనేది ప్రజలకు ముందుగా తెలిసేలా స్థానిక సిబ్బందితో ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ నెల 28నుంచి జనవరి 6 వరకు ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో ప్రతి మండలానికి సంబందించిన శాఖల అధికారులు వెళ్లి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ధరఖాస్తులు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ధరఖాస్తు తీసుకోవాలని, వాటింపు ద్వారా ఈ కార్యక్రమంపై ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అధికారులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి అధికారులు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు.నియోజకవర్గంలో ప్రతి గ్రామ పంచాయతీలో కట్టుదిట్టంగా ప్రజా పాలన సభలు నిర్వహించాలన్నారు.ప్రజలనుంచి మహాలక్ష్మి, రైతుభరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహలక్ష్మి, చేయూత పథకాలకు ధరఖాస్తులు స్వీకరించాలని, పేద ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ,ఎంపిపి నల్లగాసు జానుయాదవ్, డిఎస్పీ గిరిబాబు, ఎంపిడివో ఆర్‌కె శర్మ, సిఐ నాగభూషణ్‌రావు, కిన్నెర హరికృష్ణ,కొర్ర రామ్‌సింగ్, వివిద మండలాల స్పెషల్ అధికారులు, ఎంపిడివోలు, తదితరులు పాల్గొన్నారు.





# వాసవి వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో జాతిపిత విగ్రహ ఆవిష్కరణ

## ఆవిష్కరించిన వాసవి క్లబ్ గవర్నర్ వంగవీటి

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 27 ప్రభాతవార్త

నేరేడుచర్లలోని కేంద్ర ప్రాధమిక పాఠశాలలో బుధవారం వాసవి,వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాన్ని వాసవిక్లబ్ గవర్నర్ వంగవీటి గురుమూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అసువులుబాసిన అనేకమంది మహనీయుల జీవిత చరిత్రలను నేటితరం విద్యార్థులకు అవగాహన కలిగించేలా ఉపాధ్యాయులు బోధించాలన్నారు. నిరుపేద విద్యార్థినీ విద్యార్థుల విద్యాభివృద్ధికి వాసవి క్లబ్ సహకారం అందిస్తుందన్నారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల సౌకర్యార్థం స్టడీచైర్‌లను అందజేస్తామన్నారు. అలాగే 10వతరగతిలో 10/10 సాధించిన విద్యార్థులకు వాసవిక్లబ్ డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ రాచకొండ శ్రీనివాసరావు రూ. 2వేలు, క్లబ్ ఆధ్వర్యంలో సిల్వర్ కాయిన్లు ప్రోత్సాహకంగా అందిస్తామని సభలో ప్రకటించారు. మొదట గాంధీజీ విగ్రహావిష్కరణ చేసిన అనంతరం పూలమాలలువేసి నివాళులర్పించారు. విద్యార్థినీ, విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గరిణె అరుణకుమారి, డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ రాచకొండశ్రీనివాసరావు, వాసవి వనిత క్లబ్‌ల అధ్యక్షులు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత కోటేశ్వరరావు, సెక్రటరీలు గజ్జల కోటేశ్వరరావు, పాలిశెట్టి సంధ్య, సభ్యులు ఊటుకూరు నటరాజ్, పాల్వాయి గోపాలకృష్ణ, పోతుగంటి సత్యనారాయణ, నీలా రామమూర్తి, గరిణె ప్రసాద్, రాచకొండ నాగలక్ష్మి, మాశెట్టి సైదయ్య, తడకమళ్ల పరమేశం, మురారిశెట్టి రమేష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఒగ్గు రమేష్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వై.నరసకుమారి, చల్ల ప్రభాకర్‌రెడ్డి, కురువెళ్ల శ్రీనివాసరావు, విజయ, అన్నపూర్ణ, భూదేవమ్మ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# భవిత కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేసిన డిఈఓ

## -జిల్లాలో 'పది' పరీక్షలకు 107 కేంద్రాలు ఏర్పాటు

## -జిల్లా విద్యాధికారి బిక్షపతి

మిర్యాలగూడ, డిసెంబర్ 27 ప్రభాతవార్త

నల్లగొండ జిల్లాలో 34 భవితా కేంద్రాలు పనిచేస్తున్నాయని, 2279 మంది ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులు అభ్యసన కార్యక్రమాలలో పాల్గొంటున్నారని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న భవిత కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేసి ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు అందుతున్నాయా? లేదా అన్న విషయమై డిఈఓ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలను ప్రేమతో అదరిస్తే శారీరక మానసిక పరివర్తన చెందుతారన్నారు. 68 మంది ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ టీచర్లు పనిచేస్తున్నారని, ప్రతి కేంద్రంలో వారానికి ఒకసారి ఫిజియోథెరపీ క్యాంపులు నిర్వహించి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అంగవైకల్యం కలిగిన విద్యార్థుల తల్లిదండ్రులు సమగ్ర శిక్ష ద్వారా నిర్వహించే భవిత కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ప్రణాళికలు సిద్ధం: డిఈఓ

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ప్రణాళికలు సిద్ధం చేశామని డిఈఓ బిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లా వ్యాప్తగా 107 పరీక్షా కేంద్రాలను గుర్తించామని, 19700 మంది ఎస్ఎస్‌సి విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని, పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పాఠశాలలు సక్రమంగా నిర్వహించేందుకు ఉపాధ్యాయులు సమయపాలన పాటించేందుకు ప్రతి మండలానికి నోడల్ అధికారులను నియమించామని, విధులకు దుమ్మా కొట్టే ఉపాధ్యాయులను గుర్తించి మా దృష్టికి తీసుకొచ్చినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట ఎంఈఓ బాలాజీనాయక్, ఇంక్లూజివ్ రిసోర్స్ టీచర్లు బ్రహ్మచారి జ్యోతిలున్నారు.



# మున్సిపల్ వైస్‌చైర్మన్ గుండెపోటుతో మృతి

మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మిర్యాలగూడ మున్సిపాలిటీ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు)(52) మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. జ్వరంతో బాధ పడుతున్న విష్ణుకు అకస్మాత్తుగా గుండె నొప్పి రాగా కుటుంబ సభ్యులు హుటాహుటిన పట్టణంలోని ఓ ప్రైవేట్ అసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలపగా, మృతదేహాన్ని బంగారుగడ్డలోని అయన నివాసానికి తరలించారు. సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు విష్ణు నివాసానికి వెళ్లి నివాళులర్పించి కన్నీటి పర్యమంతయ్యారు. విష్ణు భార్య కుర్రా చైతన్య 30వ వార్డు కౌన్సిలర్, ఒక కుమార్తెలున్నారు. విష్ణు మృతదేహానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్), మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, డిసిఎంఎస్ చైర్మన్ నారాయణరెడ్డి, మాజీ జడ్‌పి చైర్మన్ సిడి రవికుమార్, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, నల్లమోతు చైతన్య, విజయం శ్రీధర్, గుడిపాటి సైదులుబాబు, పూనాటి లక్ష్మీనారాయణ, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, కట్టెబోయిన శ్రీనివాస్, సాధినేని శ్రీనివాస్‌రావు, సుంకరబోయిన అజయ్‌యాదవ్, పట్టణ కౌన్సిలర్లు, బిఆర్ఎస్‌నాయకులు, ప్రజాప్రతినిధులు సందర్శించి నివాళులర్పించడంతో పాటు కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఈనెల 28న ఉదయం 9గంటలకు పట్టణంలోని బంగారుగడ్డ విష్ణు నివాసం నుండి మిర్యాలగూడ మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు అంతిమయాత్ర ప్రారంభమై బాపూజీనగర్ స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు తెలిపారు.



# అర్టీసి బస్సును నడపాలని డిఎంకు వినతి

దిలావర్‌పూర్(మిర్యాలగూడ), డిసెంబర్ 27 ప్రభాతవార్త

గ్రామాలకు అర్టీసి బస్సులు రాక ప్రజలు ప్రైవేట్ వాహనాలు, ఆటోలను ఆశ్రయిస్తున్నారని ఎంపిటిసిలఫోరం నల్లగొండ జిల్లా ప్రధానకార్యదర్శి బెజ్జం సాయి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిమితికిమించి ప్రయాణికులతో ఆటోలు నడుపుతున్నారని, దీంతో ప్రమాదాలు జరిగి ఎంతో మృతి చెందారన్నారు. ఇలాంటి సంఘటనలు దృష్టిలో పెట్టుకొని దామరచర్ల మండలం దిలావర్‌పూర్ గ్రామానికి మిర్యాలగూడ అర్టీసి డిపో నుండి బస్సును వయా కొత్తపేటతండా గ్రామపంచాయతీ, కేజెఆర్‌కాలనీ, కేతావత్‌తండా గ్రామపంచాయతీల మీదుగా నడపాలని కోరుతూ మిర్యాలగూడ డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్‌కు వినతిపత్రాన్ని అందజేసినట్లు తెలిపారు.






# నియోజకవర్గ అధ్యక్షులుగా గన్నెపాక లక్ష్మణ్ నియామకం

నిడమనూరు, డిసెంబరు 27, ప్రభాతవార్త:



నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షులుగా గన్నెపాక లక్ష్మణ్ మాదిగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం నిడమనూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ సమావేశంలో లక్ష్మణ్ మాదిగను నియమిస్తూ జిల్లా ఇన్‌చార్జి రామాంజి సైదులు మాదిగ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు గ్రామ స్థాయిలో దండోర ఉద్యమాన్ని బలోపేతం చేయాలన్నారు. వివిధ మండలాలు, గ్రామస్థాయిలో కమిటీలు వేసి వర్గీకరణ చేస్తామని, మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని దేశ వ్యాప్తంగా దళితులందరూ తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ పార్లమెంట్ సమావేశంలోనే వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టి అమలు చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా గన్నెపాక లక్ష్మణ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మేడి పాపయ్య, రామాంజి సైదులు, కోర్ కమిటీ సభ్యులు కత్తుల తులసిదాస్, కందుల సైదులు, రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ నాయకులకు అయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు అదిమళ్ల నగేష్, వరంగి రంజిత్, బొల్లేపల్లి వెంకటేశ్వర్లు, తరి వెంకన్న, కురపాటి వెంకటేశ్వర్లు, తరి రాము, శ్రీను, బుడిగపాక రవి, కందుకూరి పుల్లయ్య, శివ, అక్షిత్ తదితరులు ఉన్నారు.

# నేటి నుంచి జనవరి 6వరకు ప్రజాపాలన

## -లబ్దిదారుల నుండి దరఖాస్తుల స్వీకరణ

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 27 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6గ్యారంటీల అమలుకోసం నేటి నుండి జనవరి 6వరకు గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించి దరఖాస్తులను స్వీకరించనున్నారు. వీటికి అధికారులుగా మండలానికి తహసిల్దార్ సురగి సైదులు, ఎంపిడివో ఎన్.శంకరయ్య, మున్సిపాల్టీలో 15వార్డ్‌లకు ఇంఛార్జ్‌లుగా మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, మేనేజర్ అశోక్‌రెడ్డిలు వ్యవహరించనున్నారు. నేరేడుచర్ల మండలం, పట్టణంలో అధికారులు దరఖాస్తుల స్వీకరణకు ఈ విధంగా షెడ్యూల్ ఖరారు చేశారు. నేరేడుచర్ల మండలంలో ఈనెల 28న బోడలదిన్న, కందులవారిగూడెం, బూర్గులతండ, రోళ్లవారిగూడెం, 29న దిర్శించర్ల, పెంచికల్‌దిన్న, చిల్లేపల్లి, కల్లూరు, 30న దాచారం, సోమారం, వైకుంఠాపురం, యల్లారం, జనవరి 2న మేడారం, వైకుంఠాపురం, బక్కయ్యగూడెం, ఫత్తేపురం, 3న పులగంబండతండ, నేరేడుచర్ల మున్సిపాల్టి.. ఈనెల 28న మున్సిపాల్టీపరిధిలో 1,2,3 వార్డులు, 29న 4,5,6వార్డుల్లో, 30న 7,8 వార్డ్‌లు, జనవరి 2న 3,10వార్డులు, 3న 11,12 వార్డులు, 4న 13వార్డు, 5న 14వార్డు, 6న 15వార్డులలో ప్రజాపాలన నిర్వహించి ఆరుగ్యారంటీలకు సంబంధించి ఆశావహులనుండి దరఖాస్తులు స్వీకరించి లబ్దిదారులను ఎంపిక చేసి తుది జాబితాను ఉన్నతాధికారులకు పంపించనున్నారు.

# నాణ్యమైన విత్తనాల ఎంపికతోనే రైతులకు అధిక దిగుబడులు

**మోతె, డిసెంబర్ 27, (ప్రభాతవార్త):**
నాణ్యమైన విత్తనాల ఎంపికతోని రైతులకు అధిక దిగుబడులు వస్తాయని ప్రభాకర్ హైబ్రిడ్ ప్రైవేట్ లిమిటెడ్ వెరైటీ రకం శివం 24 బెంగుళూరు రీజనల్ మేనేజర్ ద్వారా నాద్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కర్కాయలగూడెం గ్రామంలో గడ్డం జలందర్‌రెడ్డి అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో రెండు ఎకరాల్లో శివం 24 రకం మిర్చి సాగు చేశారు. రైతులు మిర్చి సాగులో నాణ్యమైన విత్తనాలు ఎంచుకోవడం వలన ఖర్చు ఆదా అవడంతో పాటు దిగుబడి ఎక్కువ వస్తుందని తెలిపారు. శివం 24 మిర్చి విత్తనాలు సాగు చేసిన రైతులు గతంలో కూడా అధిక దిగుబడి వచ్చి లాభాలు పొందారన్నారు. మిర్చి సాగుతో రైతులు ఏమైనా సలహాలు, సూచనలు పొందవచ్చని కంపెనీ ప్రతినిదులు తెలిపారు. ప్రభాకర్ హైబ్రిడ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు



రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓ కృష్ణ, హెచ్ శంకర్, డీలర్లు మహేస్, ఎల్ మహేస్, బాస్కర్, ఉప్పలయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పరిపాలన సద్వినియోగం చేసుకోవాలి: ప్రభుత్వ విప్

**ఆలేరు, డిసెంబర్ 27, (ప్రభాతవార్త):**
ప్రభుత్వం ఈ నెల 28 నుండి వచ్చే నెల 6 వరకు నిర్వహించనున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆలేరు నియోజకవర్గం ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కోరారు. బుధవారం రోజున ఆలేరు పట్టణ కేంద్రంలో రైల్వే అండర్‌పాస్ పనులను ప్రారంభోత్సవం కార్యక్రమంకు హాజరై ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో బాగంగా మహాలక్ష్మి, రైతు భరోసా, గృహలక్ష్మీ, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించిన దరఖాస్తులను ఈ గ్రామ సభల్లో అధికారులు స్వీకరిస్తారని చెప్పారు. అనంతరం ఆలేరు అండర్ పాస్ పనులను 90 రోజుల్లోనే పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గందమాల అశోక్, సింగల్ విండో డైరెక్టర్ సాగర్‌రెడ్డి, ఓబిసి రాష్ట్ర కార్యదర్శి ఎగ్గిడి శ్రీశైలం, పట్టణ అధ్యక్షులు ఎంఎ ఏజాజ్, మండల



అధ్యక్షులు కంద్లాజ్ వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, మల్లెల శ్రీకాంత్, కౌన్సిలర్ చింతలపాని సునీత శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల స్వీకరణ ఏర్పాటును పరిశీలించిన అధికారులు

**పెన్‌పహాడ్, డిసెంబర్ 27, (ప్రభాతవార్త):**
నేటి నుండి ప్రజా పరిపాలనలో బాగంగా 6 గ్యారంటీల పథకాలను అమలు చేయడం కోసం గ్రామాల్లోని గ్రామ పంచాయితీల్లో ఏర్పాట్లను జెడ్‌పి సీఈఓ సురేష్, మండల ప్రత్యేక అధికారి రాంపతి నాయక్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని గూడెపుకుంట తండా, జల్మాలకుంట తండా, చిన్న గారెకుంట తండా, చిన్న సీతారాం తండాలోని గ్రామపంచాయితీలను సందర్శించి మాట్లాడారు. దరఖాస్తుల అందించడానికి వచ్చిన దరఖాస్తుదారులను ఎటువంటి అసౌకర్యం కలగకుండా దరఖాస్తులు స్వీకరించాలని గ్రామపంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద విదులు నిర్వహించే సిబ్బందికి సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి నుండి దరఖాస్తు సేకరించాలని దరఖాస్తు పారంతో పాటు వారి యొక్క ఆధార్, రేషన్ కార్డుల జిరాక్స్ పత్రాలను



స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఏఓ కృష్ణ సందీప్, ఏపీఓ రవి, ఏపీఎం అజయ్‌నాయక్, ఏఈఓ మనోజ్, పంచాయితీ కార్యదర్శులు భరత్, రమేష్, అంగన్వాడి ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో దరఖాస్తుల స్వీకరణ

**మోతె, డిసెంబర్ 27, (ప్రభాతవార్త):**
ప్రజా పాలనలో లబ్ధిదారుల నుంచి అధికారులు దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని ప్రత్యేక అదికారి తిరుపతయ్య, మాధవరెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవనంలో ప్రజా పాలనపై గ్రామ ప్రత్యేక అదికారులు, కార్యదర్శులకు అవగాహన కల్పించారు. 28/12/2023 నుండి 6/1/2024 వరకు ప్రజా పాలన నిర్వహణ షెడ్యూల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని పక్కా ప్రణాళికతో అన్ని గ్రామ పంచాయితీలలో ప్రజా పాలన కార్యక్రమం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 వరకు అలాగే మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 6 వరకు కార్యక్రమం నిర్వహణ ఉంటుందని పేర్కొన్నారు. మొదట రోజు బల్లుతండా, కర్కాయల గూడెం, బోడబండ్లగూడెం, అప్పన్నగూడెం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నామని, ప్రతి వంద కుటుంబాలకు ఒక కౌంటర్ లను ఏర్పాటు



చేశామని తెలిపారు. ఈ ప్రజాపాలనలో మహాలక్ష్మీ, రైతు బరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు అలాగే చేయూత పథకాలపై దరఖాస్తులు స్వీకరిస్తామని అన్నారు. దరఖాస్తు పారాలు అన్ని గ్రామ పంచాయితీలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీఓ హరిసింగ్ నాయక్, ఎంఈఓ గోపాలరావు, డిప్యూటి తాసిల్దార్ సూరయ్య, ఏఓ అరుణ, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట వార్త

# అధిక ధరలకు మద్యం అమ్మకం

## మామూళ్ల మత్తులో ఆబ్కారి శాఖ అధికారులు

**మద్దిరాల(నూతనకల్), డిసెంబర్ 27, (ప్రభాతవార్త):**




మండల కేంద్రంలోని విజయదుర్గ మద్యం దుకాణంలో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు. ఆయా గ్రామాల ప్రజలు బుధవారం దుకాణం ముందు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుకాణం నిర్వాహకులు ఇష్టానుసారంగా అధిక రేట్లకు విక్రయిస్తున్నారని వాపోయారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్ముతున్నారని ఉన్నతాదికారులకు తెలియజేసిన పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మూరగుండ్ల లక్ష్మయ్య, దామెర వెంకన్న, మూరగుండ్ల సోమయ్య, కొరిపెల్లి మదుసుదన్‌రెడ్డి, మోడెం వెంకన్న, నర్సింగ్ కొమరయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌ను కలిసిన సర్పంచ్

**నూతనకల్, డిసెంబర్ 27, (ప్రభాతవార్త):**



తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేల్‌ను లింగంపల్లి సర్పంచ్ గోరుగంటి ఉషా రామకిషన్‌రావు బుధవారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామ సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మేళ్లచెరువులో ప్రజాపాలనకు 104 కౌంటర్లు

**మేళ్ళచెరువు డిసెంబర్ 27 (ప్రభాతవార్త**
స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంపట్ల జరిగిన మండలస్థాయి అవగాహన సదస్సు ్సలో ఎం పిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్ మాట్లాడుతూ ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలకు మండలంలోని అన్నిగ్రామాల్లో 104కౌంటర్లు ఏర్పాటు చే శామని,రెండు బృందాలుగా అధికారులను నియామకం చేశామని వివరించారు.1వ బృందంలో తహసిల్దార్ జ్యోతి,మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ గార్లపాటి వాసుదేవరావు,ఎంపివో వీరయ్య,మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాసగౌడ్,విద్యుత్ ఏఈ వెంకటేశ్వరరెడ్డి,మండల వైద్యాధికారి డా.వేణుగోపాల్,ఏపి ఎం శ్రీనివాస్,ఈసి సందీప్‌రెడ్డి,ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వెంకన్న, 2వటీంలో ఎంపిడివో మహ్మద్ఇసాక్‌హుస్సేన్,డిప్యూటి తహసిల్దార్ నాగేశ్వరరావు,రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ మంత్రిప్రగడ శశిధ ర్,పంచాయితీరాజ్ ఏఈ రంగరాజు,ఏపిఓ శైలజ,ఈసి కృష్ణచౌహాన్,విద్యుత్ సబ్ఇంజనీర్ నజీర్,సిహెచ్‌వో కృష్ణయ్య,ఉప వ్యవసాయాధికారి వీరనాగరాజు ఈరెండు టీంల ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్య క్రమాలు నిర్వహిస్తామని,అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు,అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా పాలన పట్ల శ్రద్ధ చూపాలని,మండల ప్రజలందరికీ 6 ప్రభుత్వ గ్యారంటీ పథకాలలో న్యాయం చేయాలని కోరారు.ఈ అవగా హన సదస్సులో స్పెషల్ ఆఫీసర్ వెంకటయ్య,ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు,వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి,జడ్‌పిటిసి శాగంరెడ్డి పద్మగోవిందరెడ్డి,ఎస్ ఐ సురేష్‌యాదవ్‌తోపాటు అన్ని శాఖల ఉద్యోగులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ



తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రంలో కూరెళ్ళ వినోద్ స్వామి గృహంలో పెండెం శ్రీనివాస్,శుక్లాం చార్యులు గురుస్వాముల ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజను అంగరంగ వైభవంగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, శ్రీ సుబ్రమణ్య స్వామి పూజ, అమ్మవారి పూజ శ్రీ అయ్యప్ప స్వామికి 18 రకాల అభిషేకాలు నిర్వహించి అనంతరం పడిపూజను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తుర్కపల్లి ప్రాంతమంతా అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో గురు స్వాములు తిప్పారం నాగ, బ్రహ్మం, రాచర్ల నాగరాజు, దొమ్మాట భాస్కర్, ప్రత్తిపాటి ఆనంద్, బోయిని కుమార్, జూపల్లి గణేష్, కూరెళ్ళ సందీప్ చారి, కట్కూరి రాజు, మణికంఠ, వంగాల ఉదయ్ కుమార్, కసిరబోయిన బాలకృష్ణ, పుట్ట ఆంజనేయులు, కూరెళ్ల శ్రీనివాస్, గంగారబోయిన కార్తీక్, అన్నోజు సిద్దయ్య, మడిగే వెంకటస్వామి, ఆదిమూలం రాజేష్, వేముల మల్లేశం, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కృష్ణయ్య, ఆయుష్ అనుభవ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి, కూరెళ్ళ గురువయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట సిపిఐ ఆధ్వర్యంలో బీర్ల ఐలయ్యకి సన్మానం



యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

సిపిఐ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆలేరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచి ప్రభుత్వ విఫ్‌గా నియమైన సందర్భంగా సీపీఐ ఆధ్వర్యంలో అభినంద సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా అధ్యక్షుడు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. నేడు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కోసం మీ పొత్తుతో, మీరు అందించిన సహకారం గత ప్రభుత్వన్ని దించేందుకు. ప్రజా ప్రభుత్వన్నీ ప్రజాపాలనను నెలకొల్పేందుకు కాంగ్రెస్ పార్టీ చేతికి కొడవలి అందించిన కమ్యూనిస్టులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. నేడు ఆలేరులో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నాతో కలసి అహర్నిశలు కష్టపడిన కామ్రేడ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సాయుధ పోరాటంలో భూమి కోసం భుక్తి కోసం ధోరల నుండి ప్రజలకు విముక్తి కోసం కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా తెలంగాణ గడ్డకు స్వాతంత్రం వచ్చిందని, మల్ల ఇదే కమ్యూనిస్టులతో కాంగ్రెస్ పార్టీ చేయి కలిపి ఈ దొంగ ధోరలను అధికారంలో నుండి దించి ప్రజాపాలన కోసం ప్రజాప్రభుత్వాన్ని సాధించిమని, కమ్యూనిస్టులు కాంగ్రెస్ ఇదే ఐక్యతతో కలిసిమెలిసి పోరాడి దేశంలో కూడా బీజేపీని దించాల్సి ప్రజాప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మన మిత్రపక్షంలో భాగంగా రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సహాకారం కమ్యూనిస్టులకు ఉంటుందని హామీ ఇచ్చారు. మీకు అన్ని విధాలుగా సహకరిస్తామని, మీరు ఏ సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకొని వస్తే తప్పకుండ పరిష్కరిస్తామని తెలిపారు. యాదగిరిగుట్ట అభివృద్ధికి కృషి చేసి పలుగు పార బట్టి అనాలోచిత బ్రిడ్జి తొలగిస్తామని తెలిపారు. ఆటో కార్మికుల సమస్యను కూడా కొద్దిరోజుల్లో పరిష్కరిస్తామని తెలిపారు.

# 6 గ్యారంటీలను సమర్ధవంతంగా అమలయ్యే విధంగా చూడాలి



తుర్కపల్లి ప్రభాతవార్త:

ప్రభుత్వం అందిస్తున్న 6 గ్యారంటీలను సమర్ధవంతంగా అమలయ్యే విధంగా చూడాలని ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్‌లు అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జింకల శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 6 గ్యారంటీల పథకంపై మండల ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ.. ఈనెల 28వ తేదీ నుండి వచ్చె నెల 6 తేదీ వరకు అన్ని గ్రామాల్లో గ్రామ సభను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తు పత్రాలను గ్రామసభల ద్వారా తీసుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంగా పనిచేయాలన్నారు. ఇట్టి గ్రామసభల్లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం రెండు గంటల నుండి 6 గంటల వరకు దరఖాస్తు తీసుకుంటారని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అనవసరమైన జిరాక్సులు జమ చేయకుండా దరఖాస్తు పత్రంతో ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్ ఒక్క పాస్ ఫోటో మాత్రమే జతపరచాలని ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. రేషన్ కార్డు లేని వారు కూడా ఆధార్ కార్డుతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కాస్తు పారాలను పూర్తిచేసి గ్రామ సభలో అందజేయాలని తెలిపారు. పూర్తి చేయని యెడల గ్రామసభలో ఉన్న అధికారులు పూర్తి చేస్తారని తెలిపారు. జిరాక్స్ సెంటర్ నిర్వాహకులు, ఫోటో స్టూడియో నిర్వాహకులు ప్రజల నుండి అధిక మొత్తంలో డబ్బులు తీసుకోవద్దని, తీసుకున్న ఎడల ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ పథకం సమర్ధవంతంగా విజయవంతం అయ్యే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మానే ఉమాదేవి, తహసిల్దార్ నాయక్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు పలుగుల నవీన్ కుమార్, గిద్దె కరుణాకర్, మోహన్ బాబు నాయక్, సర్పంచులు పడాల వనిత శ్రీనివాస్, పోగుల ఆంజనేయులు, నాంసాని సత్యనారాయణ, కల్లూరి ప్రభాకర్ రెడ్డి, వెన్నకూచి రామ్మోహన్ శర్మ, నాగారం మహేందర్, ఇమ్మడి మల్లప్ప, సురేష్, శ్రీనివాస్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు రహమత్ షరీఫ్, మండలంలోని అన్ని శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల యాజమాన్యం, హెచ్‌ఎం తీరుపై పేరెంట్స్ తీవ్ర ఆగ్రహం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలోని మంటిసోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం హెచ్‌ఎం తీరు రోజురోజుకు మితిమీరుతుండగా ఆగ్రహించిన పేరెంట్స్ బుధవారం తీవ్రంగా స్పందించారు. విద్యార్థుల పట్ల కక్ష సాధింపు చర్యలు, పాఠశాలను పూర్తిగా వ్యాపార ధోరణి చేస్తూ అటు యాజమాన్యం ఇటు ప్రధానోపాధ్యాయురాలు దిగజారుతూ ప్రవర్తించడం పట్ల పేరెంట్స్ ఆగ్రహానికి లోనయ్యారు. గత రెండు సంవత్సరాలుగా ఫిర్యాదు చేస్తుండగా డీఈవో ఉన్నతాధికారులు స్పందించకపోవడం పట్ల డీఈఓ నిర్లక్ష్యం స్పష్టమైపోయింది. దీంతో ఏకంగా పేరెంట్స్ మాటలు యుద్ధానికి దిగుతూ చేతలకు పని చెప్పే ప్రయత్నం చేశారు. ఈ విషయంపై డీఈఓకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. పాఠశాలలో జరుగుతున్న అక్రమాలపై నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్న చర్యలపై డీవో స్పందించాలని, లేని పక్షంలో తర్వాత చర్యలకు డీఈఓ బాధ్యులవుతారని హెచ్చరించారు.




## యాద్రాద్రి భువనగిరి వార్త

# నేడు ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొననున్న ఎమ్మెల్యే కుంభం

వలిగొండ ప్రభాతవార్త:

నేటి నుండి ప్రజాపాలన కార్యరకమం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానుండగా వలిగొండ మండలంలో నావాళ్ల గూడెం, సంగం గ్రామాలలో ప్రజలకు 6 గ్యారంటీల దరఖాస్తల స్వీకరణపై నిర్వహించే కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా భువగనిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొననున్నట్లు తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

అడ్డగూడూరు ప్రభాతవార్త:



మండలంలోని పలు గ్రామాలకు చెందిన పలువురు అయ్యప్ప స్వాములు బుధవారం శబరిమలైకు బయలుదేరారు. 41 రోజుల దీక్ష అనంతరం ధర్మారం గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇరుముడి కట్టారు. సందర్భంగా అయ్యప్ప స్వామికి ముడుపులు చెల్లించేందుకు పలువురు భక్తులు స్వాములకు కానుకలు ఇచ్చారు. అనంతరం ప్రత్యేక బస్సులు శబరికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి దాసరి వీరన్న, మర్త సైదులు, జలే నరేష్, కంచర్ల శేఖర్, కత్తుల ప్రవీణ్, దాసరి కృష్ణ, వెంకన్న, సురేష్, శ్రీశైలం, జి.రాజు, నాగయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో మహా పడి పూజా

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



మహా వైభవంగా మండల మహా పడిపూజ కార్యక్రమం భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో శ్రీ మండల పూజా కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం స్వామివారి మేలుకొలుపు గణపతి హోమం, శ్రీ అయ్యప్ప స్వామికి 108 లీటర్ల ఆవుపాలతో స్వామివారికి పాలాభిషేకం, స్వరాభిషేకలు సాయంకాలం మహా మండల పడిపూజ, అయ్యప్ప స్వామి భజనలతో శరణు ఘోషతో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయం అధ్యక్షుడు మెరుగు గోపాల్ యాదవ్, రాపోలు రామచంద్రం, గురు స్వాములు రేపాక జనగ్, తండ వెంకటేష్, దోంత సుదర్శన్, ఎన్నం శివకుమార్, రచ్చ రామకృష్ణ, శెట్టి శ్రీనివాస్, తండ నాగేష్, కీర్తి సంజీవ, కొట్టం కరుణాకర్, నల్ల నాగేష్, అంకం మురళి, పగిడిమర్రి రాజశేఖర్; ఆడెపు అరవింద్, కాటేపల్లి వెంకటేష్, రామేశ్వర్, భాను, వీరేష్, అంకం వినోద్, సాయి గ్యార సందీప్, చేరల లింగస్వామి, శెట్టి మణిశంకర్, శివ కుమార్, మనీష్ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలే ఎజెండాగా సిపిఐ నిరంతర పోరాటం

## సిపిఐ రాష్ట్ర కమిటి సభ్యుడు గన్నా చంద్రశేఖర్

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 27 ప్రభాతవార్త

ప్రజా సమస్యలే ఎజెండాగా సిపిఐపార్టీ నిరంతర పోరాటాలు నిర్వహిస్తుందని సిపిఐ రాష్ట్ర కమిటి సభ్యుడు గన్నా చంద్రశేఖర్,సిపిఐ జిల్లా కమిటి సభ్యుడు ధూళిపాల ధనుంజయనాయుడులు అన్నారు.నేరేడుచర్ల పట్టణ,పరిసర గ్రామాలకు చెందిన పది కుటుంబాలవారు వివిధ పార్టీలకు రాజీనామాచేసి సిపిఐలో చేరగా కండువాలు కప్పిన అనంతరం మాట్లాడుతూ నేరేడుచర్ల పట్టణ,మండలంలో పేద,మధ్యతరగతి వర్గాల ప్రజలు సిపిఐలో చేరడంపట్ల ఆయనహర్షం వ్యక్తం చేశారు.ఈ ప్రాంతంలో స్థానిక సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించేపార్టీ సిపిఐపార్టీ అని అందువల్లనే ప్రజలు సిపిఐకి మద్దతు తెలుపు తూ పార్టీలో చేరడం అభినందనీయమని భవిష్యత్‌లో కూడా కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీల అమలుకై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే కాంగ్రెస్‌పార్టీకి నిర్మా ణాత్మక సహకారం అందిస్తామని తెలిపారు.సిపిఐలో చేరినవారిలో కార్మికనాయకుడు ముత్యాల భాస్కర్,తిప్పన రాంరెడ్డి,గంగయ్య,ఉల్లెందుల దుర్గయ్య,శీలం సుధీర్,రెడ్డిపల్లి విన య్,రెడ్డిపల్లి కృష్ణ తదితరులున్నారు.ఈ కార్యక్రమంలో



మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి,పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి,వ్య.కా.సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం,మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మి,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడుచిలకరాజు శ్రీను,ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న,ఏఐటియుసి మండల కార్యదర్శి అయిల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి డిసెంబర్ 27 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామిఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మీసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రో క్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అనువ ంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్ట పల్లి రావు, కార్య నిర్వహణ అధికారి సిరికొండ



నవీన్,అర్చకులు రామాచార్యులు,పద్మనాభాచార్యులు,బదరీనా రాయణాచార్యులు,లక్ష్మీనర్సింహమూర్తి,ఆంజనేయాచార్యులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి మరొకరి ప్రాణాలు కాపాడండి

మఠంపల్లి డిసెంబర్ 27 ప్రభాతవార్త

ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం ద్వారా వారి ప్రాణాలను కాపాడిన వారమవుతామని ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని నాగార్జున సిమెంట్ పరి శ్రమ సీనియర్ ప్రెసిడెంట్ ఎస్.చక్రధర్ అన్నారు.బుధవారం మండలంలోని నాగార్జున సిమెంట్ పరి శ్రమలోని ఆర్‌ఆర్ హెల్త్‌సెంటర్‌లో పరి శ్రమ వారు,ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాను ఏర్పాటు చేశారు.ఈ శిబిరాన్ని పరిశ్రమ అధికారి ఎస్.చక్రధర్ ప్రారంభించారు.ఈ శిబిరంలో 100 యూనిట్ల రక్తాన్ని రక్తదాతల నుండి స్వీకరించి నల్లగొండ,సూర్యాపేట ప్రభుత్వ వైద్యశాలలకు అందించినట్లు పరిశ్రమ డాక్టర్ జి.శ్రీహరిరావు తెలిపారు.పరిశ్రమ ఆధ్వర్యంలో 2008నుండి రక్తదాన శిబిరాలను ఏర్పాటుచేసి 2021వరకు సుమారు 1400 యూనిట్ల రక్తాన్ని దాతలనుండి సేకరించి వివిధప్రభుత్వ హాస్పటల్స్‌కు అందజేయడం



జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బోర్డ్‌వైస్ ప్రెసిడెంట్ రఘువర్మ,సీనియర్ డిజిఎం హెచ్‌ఆర్ సతీష్‌కుమార్,మేనేజర్ దస్తగిరిరెడ్డి,యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు కేశవ రాజు, శ్రీనివా సాచా ర్యులు,బి.శ్రీనివాసరాజు,నల్లగొండ,సూర్యాపేట ప్రభుత్వ వి ద్యాధి కారులు నజీర్,ప్రవీణ్,టెక్నికల్ సూపర్‌వైజర్లు అశోక్,ప్రశాంత్ ,డా.పి. అనూష,సిబ్బంది సతీష్,కిరణ్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమంపై అవగాహన



మఠంపల్లి డిసెంబర్ 27 ప్రభాతవార్త

నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభంకానున్న ప్రజాపాలన కార్యక్రమంపై బుధవారం మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ప్రజాపాలన ప్రత్యే క అధికారి జెడిఏ సంధ్యారాణి అధ్యక్షతన అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటినుండిజరగనున్న ప్రజాపాలన కార్యక్రమంపట్ల అప్రమత్తంగా ఉండాలని,ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను ప్రతిరోజు దరఖాస్తుల వివరాలను అధికారుల దృష్టికి తీసు కువెళ్లాలని,దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు,ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని,అధికారులు అ ప్రమత్త ంగా ఉండాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో మండలపరిషత్ అభివృద్ధిఅధికారి జానకిరాములు,మండల పంచాయితీఅధికారిఆంజనేయులు,డిప్యూటి తహసిల్దార్ సత్యనా రాయ ణ,మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్,అన్నిశాఖల అధికారులు పంచాయితీకార్యదర్శులు,కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు

నార్కట్‌పల్లి , డిసెంబర్ 27 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా నిర్వహించబడుతున్నవి.ఉత్స వాల్లో భాగంగా బుధవారం స్వామి వారికి సుప్రభాత సేవ, ఆరాధన, గోదా అమ్మవారికి అభిషేకములు, అష్టోత్తర శతనామావళి, గోత్రనామార్చనలు, సేవా కాలం, ఆరగింపు , స్వామి వారికి ఆళ్వారులకు మంగళశాసనాలు, పాశురపారాయణం, తదుపరి తీర్థప్రసాద వినియోగం నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బండారు శ్రీనివాస్, అర్చకులు కారంపూడి కృష్ణమాచారి, అర్చక బృందం, స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, అర్ధం రాజేశ్వరి, బిల్లకంటి శ్రీకాంత్ గీత, బెల్లి దశరథ, నర్సమ్మ, పద్మ, సబిత, కొప్పు భాగ్యమ్మ, పసునూరి పాండురంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగాశ్రీవెంకటేశ్వరుని పల్లకీ సేవల ఉత్సవం

మేళ్ళచెరువు డిసెంబర్ 27 ప్రభాతవార్త



స్థానిక శ్రీగోదాభూనీళాసమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలలో భాగంగా పల్లకీసేవల ఉత్సవం,11వభాగం తిరుప్పావై పాశురప ఠనం,ప్రవచనములు,అష్టోత్తర శత నామాలతో కుం కుమా ర్చ నలు ,సప్తహారతులు,దైవనామస్మరణ భజనలు,గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి.శ్రీఇష్టకామేశ్వరిసమేత శ్రీస్వయంభు శం భులింగేశ్వరస్వామివారి ఆలయంలో స్వామివారి నక్షత్రం ఆరుద్ర సందర్భంగా ఆరుద్రదర్శన అభిషేకములు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమాలలో సుద ర్శనం ప్రసాదాచార్యులు,మోహనకృష్ణమాచార్యులు,యాతవాకిళ్ల భానుకి రణ్ శర్మ,నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,ఎట్టూరి వాసుదేవా చార్యులు,కొం కపాక శివవిష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మ,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అర్హులైనందరికీ ఆరు గ్యారంటీలు అందాలి

మేళ్ళచెరువు డిసెంబర్ 27 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్లచెరువులో బుధవారం జరిగిన మండలస్థాయి సిపిఎం కార్యకర్తల సమావేశంలో మండల కార్యదర్శి వట్టెపు సైదులు మాట్లాడుతూప్రజాపాలన కార్యక్రమం ద్వారా నిరుపేద ప్రజలందరికీ ఆరు గ్యారంటీపథకాలు,రేషన్‌కార్డులు,ఇంటిస్థలాలు,మహాలక్ష్మి,రైతుభరోసా,ఇందిరమ్మఇండ్లు,గృహ జ్యోతి,చేయూత,ఆర్టీసి ఉచితప్రయాణ కార్డులు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో అచ్యుతరావు,గుండు సైదులు,కొండలరావు,నర్సింహ,లకిష్మనర్సయ్య,సాంబయ్య,అన్ని గ్రామాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయరంగంలో నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలి

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 27 ప్రభాతవార్త



వ్యవసాయరంగంలో నూతన ఆవిష్కరణలకోసం విద్యార్థులు నిత్య పరిశోధన చేపట్టాలని కెవికె శాస్త్రవేత్త దొంగరి నరేష్ అన్నారు.బుధవారం ఆయన నేరేడుచర్లలోని శ్రీఅంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లిలో కృషివిజ్ఞానకేంద్ర వ్యవసాయసందర్శనం సందర్భంగామాట్లాడుతూ విద్యార్థులు చదువులో భాగంగా నూతన ఆవిష్కరణలను కనిపెట్టేందుకు ప్రయత్నాలు చేపట్టాలన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు కృషి విజ్ఞానకేంద్రంలో వర్మికంపోస్ట్ తయారీ విధానం,మొక్కల పెంపకం,ఇరిగేషన్ పద్ధతులు,డ్రిప్ సిస్టం,వరిసాగులో చీడపీడలతో సస్యరక్షణ చర్యలు చేపట్టడానికి దీపపు కాంతుల విధానం వంటివాటిపై విద్యార్థులకు అవగాహన కలి ్పంచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎ.సైదిరెడ్డి,ఉపాధ్యాయులు నాగ ప్రసాద్,యాకూబ్, నాగరాజు, ఆదినారాయణ,రవీందర్‌రెడ్డి,రాము పాల్గొన్నారు.

# ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## ఇంఛార్జ్ ఎంపిడివో లావణ్య

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 27 ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు గ్రామసభలలో గ్రామస్తుల నుండి దరఖాస్తులను స్వీకరించాలని హుజూర్‌నగర్ ఇ ంఛార్జ్ ఎంపిడివో లావణ్య అన్నారు. బుధవారం స్థానిక ఎం పిడివో కార్యాలయంలో గ్రామపంచాయితీ కార్యదర్శులకు, గ్రామ స్పెషల్ ఆఫీసర్లకు శిక్షణ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంఛార్ జ్ ఎంపిడివో లావణ్య మాట్లాడుతూ ప్రజాపాలనలో మ హాలక్ష్మి, రైతుభరోసా, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు అలాగే చేయూత పథకాలపై దరఖాస్తులు స్వీకరించాలని అన్నారు. లబ్దిదారులు దరఖాస్తుతోపాటు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు తప్పక జత చేయాలని, ఒక వేళ రేషన్‌కార్డు లేనివారి దరఖాస్తులు కూడా స్వీకరించాలని అన్నారు. గ్రామసభలు నిర్వహించిన రోజు లబ్దిదారులు సమయానికి దరఖాస్తులు అందించలేక పో తే మరుసటి రోజున సంబంధిత గ్రామపంచాయతీలో దరఖాస్తులు స్వీకరించి రశీదులు ఇవ్వాలని



తెలిపారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ పూరించే నమూనాలతో శిక్షణ ఇచ్చారు. అన్ని కేంద్రాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఈలు నవికాంత్, భిక్షం, కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు, కౌంటర్ ఇంఛార్జ్‌లు, టీం మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 27 ప్రభాతవార్త

గత ప్రభుత్వం వీఆర్ఏలను రెగ్యులర్ చేసి వివిధ శాఖలలో ప్రమోషన్లు ఇచ్చి బదిలీ చేసినా నేటికి వీఆర్ఏలకు ఎంప్లాయిస్ ఐడి జారీ చేయలేదని వీఆర్ఏల హక్కుల సాధనసమితి రాష్ట్ర కోచైర్మన్ లక్ష్మల నర్సింహారావు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని 7మండలాల వీఆర్ఏలు, నేరేడుచర్ల మున్సిపాల్టీలలో పనిచేస్తున్న వార్డు ఆఫీసర్లు అందరు కలిసి తమ సమస్యను పరిష్కరించాలంటూ స్థానిక ఆర్‌డివోకార్యాలయం ఎదుట ధర్నానిర్వహించి అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 5నెలలుగా వీఆర్ఏలు వేతనాలు లేక ఆర్థిక ఇబ్బందులతో సతమవుతున్నారన్నారు. వెంటనే వీఆర్ఏల ఇబ్బందులను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోఉన్న వీఆర్ఏలకు



ఎంప్లా యిస్ ఐడి అందించి వారిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతమళ్ల కోటయ్య, రాజు, వీఆర్ఏలు, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

# మండలవ్యాప్తంగా బస్‌సౌకర్యం కల్పించాలి

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 27 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మండలవ్యాప్తంగా ఉన్నగ్రామాలకు ఆర్టీసి బస్‌సౌకర్యం కలి ్పంచాలని సిపిఎంపార్టీ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని అమరవీరుల స్మారకభవనంలో మండల కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ మం డలంలోని గ్రామాల ప్రజలు వివిధ అవసరాల నిమిత్తం హుజూర్‌నగర్ వస్తుంటారని, వారికి బస్ సౌకర్యంలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గతంలో అన్ని గ్రామాలకు కోదాడ డిపోవారు బస్సులు నడిపారని ఇపుడు బస్సులను నడవకుండా ఎత్తివేయడం బాధాకరమన్నారు. వెంటనే ప్రజల అవసరాల కోసం మండలంలోని ప్రతి గ్రామానికి ఆర్టీసి బస్ నడిపేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూకలలక్ష్మినర్సింహ, చింతకుంట్ల వీర య్య, చందాల భిక్షం, వెంకటయ్య, వెంకటేశ్వర్లు, నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనకు ఇంఛార్జ్ అధికారులు వీరే

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 27 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలంలో ప్రజాపాలన పథకాలను అమలు చేసేందుకు బుధవారం వివిధ గ్రామాలకు ఇంఛార్ జ్ అధికారులను నియమించారు. ఈ సందర్భంగా అమ రవరం గ్రామాలకు ఇంఛార్ జ్గా తహసిల్దార్ నాగార్జున రెడ్డి, బూరు గడ్డ, గోపాలపు రం, కరకా ్గ యలగూ డెం, మర్రిగూడ, వేపలసింగారం గ్రామాల్లో ఇంఛార్ జ్గా ఎంపిడివో లావణ్యను నియమించారు.

# స్వామివారికి ఘనంగా పంచామృతాభిషేకం

హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 27 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని విఘ్నేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం శివముక్కోటి ఆరుద్రోత్సవం సందర్భంగా శ్రీభవాని శంకరస్వామి వారికి పంచామృత అభిషేకము, అన్నాభిషేకం, రుద్రహోమం, అనంతరం భక్తులకు తీర్థప్రసాదవితరణ నిర్వహించారు. అనంతరం పట్టణానికి చెందిన అయ్యప్పమాల ధరి ంచిన స్వాములు స్వామివారికి ప్రత్యేకపూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయఅర్చకులు కొడవకంటి శివశర్మ, ఆలయకమిటి సభ్యులు అయ్యప్పమాలలు ధరించిన స్వాములు పండ్ల హుస్సేన్, బత్తిని రవి, బత్తిని కృష్ణ, దొంతగాని రమేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ప్రభుత్వం 6 గ్యారెంటీల అమలుపై అధికారులకు అవగాహన సదస్సు

వలిగొండ ప్రభాతవార్త:

తెలంగాణ నూతన ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీల అమలు పరిచ్చేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం మండల, గ్రామస్థాయి అధికారులకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల ఇంఛార్జి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. నేటి నుండి జనవరి 6 వరకు 6 గ్యారంటీలపై లబ్దిదారులు దరఖాస్తులు గ్రామసభల ద్వారా స్వీకరించి ఎంపీక చేయడం జరుగుతుందని, ప్రజలు అధికారులకు సహకరించాలని, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లేంకల గీతారెడ్డి, ఆర్ఐ మనోహర్, ఎంపీఓ కేదార్‌శ్వర్, ఏఓ ఆంజనీదేవి తదితరులు పాల్గొన్నారు.




# ఆటో కార్మికులను ఆదుకోవాలని ఎమ్మెల్యే బిఎల్ఆర్‌కు వినతి

మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 27 ప్రభాతవార్త



ఆటో కార్మికులకు ప్రభుత్వం ఉపాధి కల్పించి ఆదుకోవాలని కోరుతూ బుధవారం భారతీయ మజ్దూర్ సంఘ్ తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ తరుపున బిఎంఎస్ రాష్ట్ర ఇంచార్జి(రైస్‌మిల్స్) అందె శ్రీనివాస్ కోరారు. ఆటో యూనియన్ ప్రతినిధులతో కలిసి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్, వెంకటేశ్వర్లు, రాంప్రసాద్, గిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతో ప్రగతి పనుల పూర్తి

హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 27 ప్రభాతవార్త



ప్రజల సహకారంతో ప్రగతి పనులు పూర్తి చేస్తామని ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలపరిధిలోని అమరవరం గ్రామంలో లింగమంతులస్వామి దేవాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిపి గూడెపు శ్రీనివాస్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంజూరు చేసిన రూ. 5లక్షలతో లింగమంతులస్వామి దేవాలయంవద్ద ప్రగతి పనులు చేపడతామని తెలిపారు. గట్టు వద్ద సిసిరోడ్డు పనులను త్వరలోనే పూర్తిచేస్తామని, రాజకీయా లకతీతంగా గ్రామాల అభివృద్ధికి పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర పంచ్ గుజ్జుల సుజాత అంజిరెడ్డి, ఎంపిడివో లావణ్య, ఏఈ సాయిరాం, మట్టారెడ్డి, పిఏసిఎస్ వైస్‌చైర్మన్ ఉస్తేల శ్రీనివాసరెడ్డి, సింగతల వెంకటరెడ్డి, కర్నాటి వీరనాగి రెడ్డి, గురవారెడ్డి, నర్సి రెడ్డి, వెంకటేశ్వర్లుతదితరులు పాల్గొనా న్నారు.

# కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు

హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 27 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డలో వేంచేసియున్న ఆదివరాహ లక్ష్మినృసింహవేణుగోపాలస్వామి ఆలయంలోధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, గోదా అమ్మవారికి అభిషేకంమరియు అష్టోత్తర శత నామ వావళి, గోత్రనామ వాలు, సేవాకాలం, ఆరగింపు, స్వామి వా రికి అమ్మవారికి ఆళ్వారులకు మంగళాశాసనాలు, 11వ పాశురతాత్పర్యం, తదుపరి తీర్థప్రసాదాలవినియోగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మణరావు, ఆలయ కమిటి చైర్మ న్ గండు సైదులు, అర్ చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, మనోహరాచార్యులు, ధర్మకర్తలు సురభికుశేల్, గువ్వల కిట్ట య్య, యరగాని గురవయ్య, రాగం లింగయ్య, యరగానిపూర్ణ, చిమట సోమలి ంగం, లింగయ్య, గోవిందరెడ్డి, మొగిలి మధుసూదన్, వెంకటలక్ష్మి, ఎల్లయ్య, కిరణ్ గౌడ్, రమేష్, ఉపేందర్, భక్తులు పాల్గొన్నారు.

# మహిళలు ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలి

**నాబార్డు డిడియం మనోహర్‌రెడ్డి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



మహిళ స్వశక్తి సంఘాల సభ్యులు అందివచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నాబార్డు డిడియం మనోహర్‌రెడ్డి అన్నారు.జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామంలో హైదరాబాద్‌కి చెందిన స్పందన ఎన్.జి.వో,నాబార్డు ఆధ్వర్యంలో ఉచిత ఫ్యాషన్ డిజైనింగ్‌లో శిక్షణ తరగతులను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా స్వశక్తి సంఘాల సభ్యులకు స్పందన సొసైటీ వారు ముందుకు రావడం సంతోషదాయకమని,నాబార్డు కూడా ఇందుకు సహకారాన్ని అందివ్వడం జరుగుతుందని అలాగే గ్రామీణాభివృద్ధి శాఖ వారి సహకారాన్ని తీసుకొని ఇట్టి కార్యక్రమాలను చేయడం జరుగుతుందని అన్నారు.స్పందన సంస్థ ఆర్గనైజర్ శోభారాణి మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో గ్రామీణ మహిళల అభివృద్ధి కోసం వివిధ రకాల ఉచిత శిక్షణలు ఇవ్వడం జరుగుతుందని,శిక్షణ కాలం 15 రోజులు ఉంటుందని,శిక్షణ సమయంలో భోజనం,గౌరవ భత్యంతో పాటు శిక్షణ పూర్తి అయ్యాక నాబార్డు వారి ధృవీకరణ పత్రం అందజేయడం జరుగుతుందని అన్నారు.టి లైఫ్ జిల్లా ఆర్గనైజింగ్ పొన్నాల శిరీషరెడ్డి,సర్పంచ్ సంధ్యారాణి శ్రీనివాస్ ఎంపిటిసి సౌజన్య తిరుపతి,ఉపసర్పంచ్ సునీత నరేష్,ఎపియం వోదెల గంగాధర్,సిసిబి రవీందర్,విఓఏలు రమ,జయ,కవిత,చంద్రకళ,అధ్యక్షురాలు జ్యోతి తోపాటు 30 మంది శిక్షణ తీసుకునే మహిళలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను సన్మానించిన బిసి నాయకులు

**బిసిల సమస్యలు పరిష్కరించాలని వినతి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం నాయకులు వేములవాడలో బుధవారం సన్మానించారు.ఈ సందర్భంగా బిసిల సమస్యలు పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారని బిసి నాయకులు తెలిపారు.బిసిల న్యాయమైన డిమాండ్లను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే నెరవేర్చాలని,రాష్ట్రంలో బిసిలు ఎదుర్కొంటున్న సమస్యలపై వలు డిమాండ్లను రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని బిసి సంక్షేమ సంఘం నాయకులు ప్రభుత్వ విప్‌ను కోరారు.బిసిలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని,బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని జనగణనతో బిసిల కులగణన చేయాలని బిసి కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వాలని,అద్దె భవనాలతో నడుస్తున్న బిసి వసతి గృహాలకు పక్కా భవనాలను నిర్మించాలని ప్రభుత్వ విప్‌ను బిసి నాయకులు ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ,రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య,బిసి సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్,బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు జాజాల రమేష్,జిల్లా బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బండారి వెంకటేశ్వర్లు బిసి నాయకులు పాల్గొన్నారు.

# పూడూర్ మండల సాధన కమిటీ సమావేశం

**పూడూర్ మండల సాధన కమిటీ కన్వీనర్‌గా బండ రవీందర్‌రెడ్డి**

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండలంలోని పూడూర్ గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం పూడూర్ గ్రామంతో పాటు పరిసర గ్రామాలు అనగా గౌరపురం,నరసింహులపల్లి,అప్పారావుపేట,తురక కాశీనగర్ నమిలికొండ,శ్రీరాములపల్లి,తిపాయపల్లి,నల్లగొండ,చెప్యాల 10 గ్రామాలతో కలిపి పూడూర్ మండల కేంద్రంగా నూతనంగా మండల ఏర్పాటు చేయాలని కోరుతూ 10 గ్రామాల ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,ఆయా గ్రామాల వివిధ పార్టీల ప్రముఖులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఇట్టి సమావేశంలో పలువురు మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం కొరకు పూడూర్ మండల కేంద్రం ఏర్పాటు చేయాలని పలువురు కోరడం జరిగింది.అనంతరం మండల సాధన జెఎసి కమిటీని ఎన్నుకోవడం జరిగింది.కన్వీనర్‌గా బండ రవీందర్‌రెడ్డి,యూత్ కన్వీనర్‌గా కునవేణి రాజశేఖర్,లతో పాటు పలువురు సభ్యులను ఎన్నుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో వలు గ్రామాల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు,యువజన సంఘాల ప్రతినిధులు,విద్యావేత్తలు,మేధావులు,యువకులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని 17,18,19,20,36,37వ వార్డులకు గాను జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో అధికారులతో కలిసి పాల్గొన్న బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు,కౌన్సిలర్ అనుమల్ల కృష్ణహరి సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్స్ ఎసిఎస్ రాజు,అరవ లక్ష్మి,మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి,పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాజేందర్,బైరి రాజేందర్‌గౌడ్,కాసారపు శ్రీనివాస్‌గౌడ్,బిట్టు,కట్ట మారుతి,కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# తెలంగాణ మైనార్టీ గురుకులాల ప్రిన్సిపాల్స్ సంఘం నూతన కమిటీ ఏర్పాటు..

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

తెలంగాణ మైనార్టీ గురుకులాల ప్రిన్సిపాల్స్ సంఘం నూతన కమిటీని బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక జరిగింది.సంఘం నూతన అధ్యక్షులుగా కె.విద్యాసాగర్,ప్రధాన కార్యదర్శిగా సయ్యద్‌తాజుద్దీన్,ఉపాధ్యక్షులుగా లావణ్యరెడ్డి,ఆడిట్ సభ్యులుగా పి.సంపత్,నిర్మల,కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జ్‌గా వీర్ల మహేశ్,జిల్లా కార్యవర్గ సభ్యులుగా సరితా లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వీర్ల మహేశ్ మాట్లాడుతూ మైనార్టీ విద్యార్థుల సంక్షేమం కోసం మైనార్టీ గురుకులాలను ఏర్పాటు చేయడం జరిగిందని,వాటి అభివృద్ధికి సంఘం కృషి చేస్తుందని వీర్ల మహేశ్ తెలిపారు.నూతనంగా ఎన్నికైన కె.సురేశ్,మహేశ్,సరిత,పి.సంపత్ లను కరీంనగర్ జిల్లా గురుకులాల ప్రిన్సిపాల్స్ అభినందించారు.

# నియోజకవర్గ ఫ్లెక్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

దేవరకొండ,27డిసెంబర్,ప్రభాతవార్త:





దేవరకొండ నియోజకవర్గ ఫ్లెక్స్ ప్రిటింగ్ అసోసియేషన్ సమావేశం బుధవారం పట్టణంలో నిర్వహించి నూతన కమిటిని ఎన్నుకున్నారు. నియోజకవర్గ అధ్యక్షులుగా నల్లగాజు నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మద్దిమడుగు క్రాంతి, ఉపాధ్యక్షులు అమృత్, కోశాధికారి పరమేష్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఫ్లెక్స్ ప్రింటింగ్ షాపులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సైదులు, అంజి, వెంకి, శివ, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామసభల నిర్వహణపై సమీక్ష

రాజాపేట (ప్రభాతవార్త):



ప్రజా పాలన అవగాహన కార్యక్రమం అమలుకై బుధవారం రాజాపేట మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈనెల 28 నుండి వచ్చే నెల 6 వరకు గ్రామ సభలు నిర్వహించడానికి అందరూ ప్రజాప్రతినిధులతో, అధికారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ గోపగాని బాలమని, మండల ప్రత్యేక అధికారి పద్మావతి, తహసిల్దార్ దామోదర్, ఎంపీఓ దినకర్, మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, వివిఏలు, కారోబార్లు పాల్గొన్నారు.

# విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సు నడపాలి

**ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మనువాద నందు**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



ఎబివిపి జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మనువాద నందు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు బస్సుల వల్ల సమస్యలు ఎదురుకుంటున్నారన్నారు.బస్సులు సమయానికి రాక కళాశాలలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని,అదే విధంగా సామార్థ్యానికి మించి ప్రయాణికులు విద్యార్థులు ప్రయాణం చేస్తున్నారని అన్నారు.దీని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని,విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.విద్యార్థుల కళాశాల సమయం దృష్టిలో పెట్టుకొని సరైన సమయానికి బస్సులు నడపాలని వారు డిమాండ్ చేశారు.అదే విధంగా సామార్థ్యానికి మించిన ప్రయాణం చేస్తున్నారని అందుకు గాను బస్సుల సంఖ్య పెంచాలని లేదా విద్యార్థులకు ప్రత్యేక బస్సులు నడపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యాక్షుడు పంచాల వికాస్,నరేంద్ర,నితిన్‌లు పాల్గొన్నారు.

# 30న లోక్‌అదాలత్

**జిల్లా ఇన్‌చార్జి జడ్జి డి.దుర్గాప్రసాద్**

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ : ఈనెల 30న లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఇన్చార్జ్ జిల్లా జడ్జి డి.దుర్గాప్రసాద్ వెల్లడించారు.బుధవారం నల్లగొండ జిల్లా కోర్టులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ కోర్టులలో రాజీ కాదగిన కేసులు అన్నింటిని పరిష్కరించుకోవచ్చని తెలిపారు. దీనికి సంబంధించి ఇప్పటికే పోలీసులు అడ్వకేట్లకు సమాచారం అందించినట్లు తెలిపారు. ముఖ్యంగా కుటుంబ తగాదాలు, క్రిమినల్, భూసమస్యలు, వాహన ప్రమాదాలు, రుణాలు, మొదలగు వాటికి సంబంధించిన కేసులు అన్నింటిని ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలని సూచించారు. వీలున్నంతవరకు కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరిగి తమ సమయాన్ని కోల్పోవడంతోపాటు ఖర్చుల రూపంలో ఆర్థిక భారం మోస్తున్నారు. దీనిని గ్రహించి పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించేందుకు ఇది సరైన మార్గమన్నారు.అదేవిధంగా



రాష్ట్రప్రభుత్వం వాహనాల పెండింగ్ చాలాన్‌లపై రాయితీ కల్పిస్తున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలన్నారు. జిల్లాలో మొత్తం 4 లక్షల 29 వేల131 వాహన చలాన్లు పెండింగ్లో ఉన్నాయన్నారు. వారంతా చాలాన్‌లు చెల్లించి రాయితీ పొందాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి డివిఆర్ తేజోకార్తీక్, లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ దీప్తి, డిఎస్పీలు శ్రీధర్‌రెడ్డి,వెంకటగిరి, తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట మున్సిపాలిటీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా



ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**మార్నింగ్ వాక్ విత్ పబ్లిక్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల**

**ప్రజాపాలన కార్యక్రమంపై ఆఫీసర్లతో బీర్ల ఐలయ్య రివ్యూ**

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట పట్టణంలో బుధవారం ఉదయం పలు వార్డుల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మార్నింగ్ వాక్ విత్ పబ్లిక్ కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ముందుగా బిసి కాలనీలోని సబ్ స్టేషన్ సందర్శించారు. అక్కడి ఏఈతో ఫోన్‌లో మాట్లాడి పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అదే విధంగా పలు ప్రాంతాల్లో పెద్ద మోరి వల్ల ప్రజలకు ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశాలు ఇచ్చారు. బీసీ కాలనీలో ఉన్న పార్క్‌ని పరిశీలించారు. అక్కడ పలు పనులు నాణ్యతగా లేవని గమనించి, ఆ పనులను నాణ్యతగా చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా విద్యుత్ లూస్ వైర్లు, ట్రాన్స్ఫార్మర్స్ మరమ్మతులు, ప్రజల కోరిక మేరకు పెద్దమోరి క్లీన్ చేయాలని, ప్రజలందరూ ప్రజల పాలన గ్రామ సభల్లో పాల్గొనాలని తెలిపారు. అర్హులైన వారందరు ఆరు గ్యారెంటీలకు ఆర్జీ పెట్టుకోవాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య తెలిపారు.

**ప్రజాపాలన కార్యక్రమంపై ఆఫీసర్లతో విప్ బీర్ల ఐలయ్య రివ్యూ**

ప్రజాపాలన గ్రామసభపై అవగాహన కార్యక్రమానికి హాజరైయ్యారు. ఈ అవగాహన కార్యక్రమంలో తహసిల్దార్లు, ఎంపీడీఓలు, స్పెషల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రజల నుండి దరఖాస్తులు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాపాలన ఉద్దేశ్యాన్ని ప్రజలకు వివరించి ఈనెల 28 నుండి జనవరి 6 వరకు దరఖాస్తులు తీసుకోవాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, ఆఫీసర్లు సమన్వయంతో పనిచేసి ప్రజాపాలన కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలని ఆదేశించారు.





# మారుమోగిన అయ్యప్పనామస్మరణలు

**కన్నులపండువగా అయ్యప్పస్వామి మండలపూజ**



**కట్టంగూర్, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** ఓం శ్రీస్వామియే శరణం అయ్యప్ప... అనాథరక్షకనే.. ఆపద్బాంధవనే.. స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయ్యప్పమాలధారణలు చేసిన శరణుఘోషలతో కట్టంగూర్ పట్టణమంతా మారుమ్రోగింది. బుధవారం మండలకేంద్రంలోని శ్రీసాయి మణికంఠ దేవాయలంలో చతుర్థశ మహా మండల పూజా మహోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు.ఈసందర్భంగా పెద్దఎత్తున అయ్యప్పమాలధారణలు, భక్తులు పాల్గొని స్వామివారిని తరించారు. ఆలయ పూజారి బ్రహ్మశ్రీ డాక్టర్ కొటారు సత్యనారాయణశర్మ,ఆలయ గురుస్వామి గాదగోని వెంకన్నగౌడ్‌ల ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం మహాగణపతిపూజ, ఉప ఆలయ మూర్తుల పూజ, అష్టాదశ కలశ పూజాభిషేకం, పంపాఆరట్టు నిర్వహించి అనంతరం అష్టోత్తర శత కలశాభిషేకం, నవాభిషేకాలు, పంచామృతాభిషేకం, అర్చన మహానైవేద్యం సమర్పించారు. అనంతరం మధ్యాహ్నం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పుష్ప దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్పలకు,భక్తులకు అన్నదానాన్ని ఏర్పాటుచేశారు. సాయంత్రం దీపారాధన, మహాపడిపూజ, హరిహరాసనం, అల్పాహారం కార్యక్రమాలను ఎంతో కన్నులపండువగా నిర్వహించారు.రాత్రి భక్తులకు పొలిశెట్టి రేణుకసత్యనారాయణ దంపతులు అల్పాహారాన్ని అందజేశారు. స్వామివారి ఆలయంలో ఉదయం నుండి రాత్రివరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. మండలకేంద్రానికి చెందిన పిల్లలమర్రి ఉపేందర్‌స్వామి ఆర్యన్ భజన బృందం ఆలపించిన అయ్యప్పస్వామి పాటలు ఎంతో ఉత్సాహాన్ని అందజేశాయి.ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, టిపిసిసి నాయకులు దైద రవీందర్,మాజీ జడ్పీటిసి ఎంపిటిసి2 మాద యాదగిరిలు ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఈసందర్భంగా మాద యాదగిరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అయ్యప్పస్వామి అనుగ్రహం పొందాలని, దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు.అనంతరం ఆలయ కమిటీ వారు మాద యాదగిరి దంపతులను సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్యఅంజమ్మ దంపతులు,పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులుస్వామి, ఆలయ కమిటీ చైర్మన్ పోగుల నర్సింహాగౌడ్,శ్రీశివాంజనేయస్వామి ఆలయ పూజారి నర్సింగోజు బిక్షమాచారి(బాబు గురుస్వామి),గురుస్వాములు వంగూరి లక్ష్మయ్య(పూలస్వామి), కొంపెల్లి నర్సింహగౌడ్‌స్వామి,కానుగు లక్ష్మీనారాయణస్వామి,పల్లె గోపిస్వామి,అంతయ్యస్వామి,గట్టిగొర్ల శ్రీకాంత్‌స్వామి,పొలిశెట్టి సత్యనారాయణస్వామి,గాదగోని శంకర్‌స్వామి, మణికంఠస్వామి,నల్ల నరేష్‌స్వామి, ఐతగోని నర్సింహస్వామి, పోలగోని నరేష్‌స్వామి, మాదగోని సైదులుస్వామి, సాయిస్వామి, కురుమర్తి,ఈదులూరు,ముత్యాలమ్మగూడెం సర్పంచులు గుర్రం సైదులు,అయితగోని నారాయణ, సుంకరబోయిన వెంకన్న,నాయకులు మిట్టపల్లి శివశంకర్, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, సోమగాని రామకృష్ణగౌడ్, గోశిక అంజన్‌కుమార్,రెడ్డిపల్లి వీరస్వామి, కుంభం అనిల్‌రెడ్డి, బందారు ఆనంద్, ఐతగోని సైదులు, మద్దెల గణేష్ పెద్దఎత్తున అయ్యప్పభక్తులు, అయ్యప్పస్వాములు పాల్గొని స్వామివారిని తరించారు.





# కేంద్ర ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలి

**వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో వక్తల పిలుపు**

**2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యంగా యాత్ర**

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ : కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు.బుధవారం నల్గొండ జిల్లా కేంద్రం గడియారం సెంటర్‌లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర పట్టణ ప్రాంత కార్యక్రమం ప్రారంభమైంది.ముఖ్యఅతిథిగా హాజరైన యస్‌బిఐ ఎజియం అలేముద్దిన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు కుటుంబాలకు భరోసా ఇస్తాయని తెలిపారు. 2047నాటికి అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సంకల్పం అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కేంద్ర పథకాలు చేరువ చేయాలనే ఉద్దేశంతో వికసిత సంకల్ప యాత్ర మొదలు పెట్టారని తెలిపారు. పీఎం జీవన జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన, పీఎం కిసాన్, పీఎం అటల్ పెన్షన్ యోజన, ముద్ర యోజన తదితర పథకాల గురించి తెలియచేశారు. కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రామిక్, జిల్లా క్షేత్ర ప్రచార అధికారి కోటేశ్వర్ రావు, నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి వినయ్ కుమార్, జిల్లా డిప్యూటీ వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ వేణుగోపాల్, హెచ్‌పిసిఎల్ మేనేజర్ మధు, మెప్మా ప్రాజెక్టు అధికారి కరుణాకర్, వికసిత్ భారత్ కో ఆర్డినేటర్లు శ్రీదేవి రెడ్డి, చంద్రశేఖర్ వివిధ ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి



నరేంద్ర మోదీ ప్రసంగాన్ని నేరుగా వీక్షించారు. ఈసందర్భంగా 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌తోపాటు ప్రభుత్వ పథకాలపై ప్రచురించిన బ్రోకర్లు విడుదల చేశారు.ప్రారంభ కార్యక్రమంలో వైద్య శిబిరంతోపాటు ఉచితగ్యాస్ కనెక్షన్, సామాజిక బీమా పథకాల జారీ చేసేందుకు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆధార్ వివరాల సవరణ కోసం సెంటర్ పెట్టారు.కార్యక్రమంలో వివిధ పథకాలతో లబ్దిపొందిన పలువురు తమ అనుభవాలు పంచుకున్నారు.స్వయం సహాయక సంఘాలసభ్యులు, స్వచ్ఛందసంస్థల సభ్యులు,వాలంటీర్లు పాల్గొన్నారు.